ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కరీంనగర్

20
ఆదివారం ○ 13-8-2017



ప్రైవేట్ చేతికి 'చెత్త' సేకరణ

- జీహెచ్ఎంసీ తరహాలో స్వచ్ఛ ఆటోల ఏర్పాటుకు చర్యలు
- ఇక ప్రతి ఇంటి నుంచి యూజర్ చార్జీల వసూలు
- బల్దియాలో సంస్కరణలకు వేగవంతం

-కరీంనగర్ టౌన్

6లో

పేదల అభ్యున్నతి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి ఈటల రాజేందర్


-గంగాధర

20లో



మాట్లాడుతున్న మంత్రి ఈటల

సర్కారు ఇసుక.. పక్కదారి





అధికారులు పట్టుకున్న ఇసుక లారీలు

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం 50 రూపాయలకు క్యూబిక్ మీటర్ చొప్పున ఇసుకను ఇస్తోంది. ఈ ఇసుకపై అక్రమార్కుల కన్ను పడింది. పలు గ్రామాల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తున్నామని కూపన్ తీసుకుంటున్న లారీల యజమానులు హైదరాబాద్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.. కొన్ని రోజులుగా ఈ దందా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్

6లో

- ఒకే పర్మిట్‌పై పలుమార్లు హైదరాబాద్‌కు తరలింపు
- అక్రమార్కులకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల అండదండలు

తొలకరి జల్లులలో తడిసిన ఆనందం..

వాన చినుకులు


● తెరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రాల మాధవ్



నాకు నచ్చిన పుస్తకం

కరీంనగర్ కల్చరల్: ఫేస్‌బుక్‌లో కవిత్వాన్ని సృజిస్తున్న గుర్రాల మాధవ్ వర్ధమాన రచయితగా తనకంటూ ఒక గుర్తింపు పొందారు. మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ కరీంనగర్ బ్రాంచి మేనేజర్‌గా పనిచేస్తున్న ఆయన ఇంటర్ నుంచి కవితలు, కథలు రాయడం ప్రారంభించారు. కొద్దికాలం ఆపివేసి మళ్లీ తెలంగాణ రచయితల వేదిక నిర్వహిస్తున్న ఎన్నీల ముచ్చట్లతో తన కవిత్వానికి పదును పెడుతున్నారు. డాక్టర్ సినారె చేతుల మీదుగా ప్రతిభామూర్తి పురస్కారం, ఆచార్య ఎన్ గోపి చేతుల మీదుగా ఉత్తమ కవితా పురస్కారం అందుకున్న ఆయన ప్రస్తుతం తెలంగాణ రచయితల సంఘంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తున్నారు. ఆయనకు నచ్చిన పుస్తకం కొత్త అనిల్ కుమార్ రాసిన వాన చినుకులు దీర్ఘకవిత అంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

అనిల్‌కుమార్ కలం వర్షించిన జల్లు వాన చినుకులు. మనిషి మనుగడకు ప్రాణాధారం వర్షం. మనిషి బతుక్కి, మెతుక్కి అవసరం వర్షం. ఈ వర్షపు చినుకుల గురించి అనిల్‌కుమార్ తన మదిలో మెదిలే భావం, ఆవేదనంతా వానచినుకుల రూపంలో వర్షింపజేశారు. ఒకే వస్తువుతో ఇలాంటి దీర్ఘకవిత రాయడం అభినందనీయం. పల్లెలోని వ్యవసాయ పనిముట్లను చూసి చలించిపోయి వానచినుకులను ప్రాధేయపడ్డాడు ఒక్కసారి రావా అని, నీవు లేక పనిముట్లకు పనిలేక మూలపడ్డాయని. గగనపు మేఘాల నుంచి... జల ఖనిజం తునాతునకలై రాలుతున్నాయన్నారు. అనిల్ చేసే ప్రయోగాలకు వానచినుకులు సజీవ సాక్ష్యం. నెలతప్పిన మబ్బులు.. వాటికి పుట్టిన పిల్లలు చినుకులు అంటాడు. అద్భుతమైన ప్రయోగంలో కరిమబ్బుల చరణం విడిచి మబ్బుల బందీఖానాలో బందీ అయిన చినుకులను దీనంగా పిలుస్తూ తరుల వేళ్లలోకి దూరిపోరాదా అంటారు. ఒక సందర్భంలో నీరాకతో నిండిపోయే చెరువు ఊరికి అద్దమవుతుందంటారు. మన పనులు చేసి పెట్టడానికి పిల్లలను బతిమిలాడినట్లుగా వానచినుకులుగా పిల్లలుగా భావించి నీ అలక, హాయిగా రాలక, మా బంగారు తల్లివికదూ అంటూ చినుకులను బతిమిలాడారు. మెల్లగా కుదురుగా ఉంటే చిగురాకుల ముద్దులిప్పిస్తా అంటూ చినుకులకు ఆశ కల్పించడమనేది ఓ కొత్త అనుభూతి. కవి గోడు విని మేఘాలు వర్షించినప్పుడు నింగి నేల ప్రణయ రాగానికి వాన వీణగా మారి చినుకుల తంత్రుల్ని మీటుతూ చిటపట రాగాలతో మధుర కచేరిగా వర్ణించడం కవిలోని సంగీత అభిమానాన్ని గమనించవచ్చు. కొత్త పదాలు, ప్రయోగాలు ఈ కవితలో చాలా చోట్ల దర్శనమిస్తాయి. పుస్తకం చదువుతున్నప్పుడు తొలకరి చినుకులలో తడిసిన ఆనందం కలుగుతుంది. అనిల్ కవిత్వంలో చినుకులపై ప్రణయం, విషాదం, లాలిత్యం, కోపం ఒక్కటేమిటి? నవరసాల హావభావాలు చూడవచ్చు.



వానచినుకులు పుస్తకం

సంక్షేమానికి దూరం

మీ కోసం

● ప్రభుత్వ పథకాలపై కార్మికులకు అవగాహన కరువు

● ఐదేళ్ల కొకమారు రూ.110 రుసుముతో నమోదు చేసుకోవాలి

● ఉపయోగించుకుంటే లాభాలు ఎన్నో



పనిలో నిమగ్నమైన కార్మికురాలు

మెట్‌పల్లి టౌన్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన లేక పోవడంతో పలు రంగాల్లోని సంక్షేమానికి దూరంగా ఉంటున్నారు. కార్మికులు ఉపాధి క్రమబద్ధీకరణ చేసుకుంటే ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులు అవుతారు. అయిదు సంవత్సరాలకు రూ. 110 రుసుము చెల్లించి నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వ కార్మికశాఖ, తెలంగాణ ప్రభుత్వ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు గత కొంతకాలంగా విస్తృత ప్రచారం చేస్తోంది. అయినప్పటికీ కార్మికులు ఆశించిన స్థాయిలో నమోదు చేసుకోలేకపోతున్నారు. కార్మికుల ఉపాధి క్రమబద్ధీకరణపై కార్మికుల అవగాహన కోసం..



మెట్‌పల్లిలో పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ఉపాధి క్రమబద్ధీకరణలో పాటించాల్సిన అంశాలు...

● 1996లో జారీ చేయబడిన చట్టంలో భాగంగా భవన, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేయు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిబంధనలు ఏర్పాటు చేసింది.

● లబ్ధిదారులుగా నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడు సంక్షేమ పథకాలు అందుకోవడానికి అర్హుడే.

● ప్రతి భవన నిర్మాణ కార్మికుడు లేదా కార్మికురాలు తమ తమ పేర్లను ముందుగానే నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 18 సంవత్సరాల నుంచి 60 యేళ్లలోపు కలిగి ఉండి పేర్లను నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే సంక్షేమ పథకాలను పొందే అవకాశముంది.

● కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ముందుగా సంబంధిత దరఖాస్తు ఫారాన్ని స్థానిక సహాయ కార్మిక అధికారికి పూర్తి చేసి ఇవ్వాలి. ఇందుకు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్‌కార్డు, రూ. 110 (అయిదేళ్ల కోమారు) చెల్లించాల్సి ఉంటుంది.

● ప్రతీ లబ్ధిదారు దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి నామినీల పేర్లను దరఖాస్తులో పేర్కొనాలి.

● ఇలా తమ పేర్లను నమోదు చేసుకున్న కార్మికులు నిర్మాణ రంగంలో 60 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ప్రభుత్వం నిర్ధేశించిన తనవంతు వాటాలో భాగంగా నెలకు రూ. 12 చొప్పున 5 సంవత్సరాలకు రూ.60 రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

● వివాహ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మిక కుటుంబానికి రూ.10 వేల ప్రోత్సాహం అందిస్తుంది. ఇందుకు ఒక సంవత్సరం ముందే సదరు కార్మికుడు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

● ప్రసూతి సహాయం కోసం ప్రభుత్వం కార్మికుడి భార్యకు లేదా కుమార్తెలకు రూ.20 వేల చొప్పున అందిస్తుంది. భార్య లేదా ఇద్దరు కుమార్తెలకు ఒక్కసారి రూ. 20 వేలను అందిస్తారు.

● సాధారణ మరణం పొందే కార్మిక కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ. 60 వేల ఆర్థిక సహాయం అందుతుంది.

● ఒక వేళ ప్రమాదం జరిగిన సందర్భాల్లో కార్మికుడు మృతి చెందితే ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది.

● కార్మికుని దహన సంస్కారాల నిమిత్తం రూ. 20 వేలను అదనంగా అందిస్తారు.

● ప్రమాదంలో అంగ వైకల్యం పొందితే గరిష్ఠంగా ప్రభుత్వం రూ.3 లక్షల సహాయం అందుతుంది. దీంతో పాటు తాతాల్కిక వైద్య ఖర్చుల నిమిత్తం కార్మికులకు నెలకు రూ. 3 వేల చొప్పున గరిష్ఠంగా మూడు నెలల పాటు రూ. 9 వేల వరకు అందిస్తారు.

పథకాలపై అవగాహన కల్పించాలి...



● కొర్దాల కనకమ్మ, భవన నిర్మాణ కార్మికురాలు, మెట్‌పల్లి

భవన నిర్మాణ కార్మికులకు అందనున్న పథకాలపై సరైన అవగాహన లేకపోవడంతో ఉపయోగించుకోలేక పోతున్నాం. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. కేవలం నిర్వాహకులు అందిస్తున్న కూలీపైనే పనిచేసి కాలం వెళ్లదీస్తున్నాం.

భవన నిర్మాణ కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి



● అనిల్ కదం, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మెట్‌పల్లి

కార్మికుల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ముందుగానే ఈ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి. అర్హులైన ప్రతి కార్మికునికి లబ్ధి చేకూర్చడానికి సహకరిస్తాం.

ఆలయ సమాచారం

నేడు, రేపు లఘుదర్శనం

వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో ఆది, సోమవారాలలో లఘుదర్శనం అమలు చేయనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు గర్భాలయంలోకి ప్రవేశం నిలిపి వేసి లఘుదర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 13-08-2017వ తేదీ ఆదివారం నాటి పూజల వివరాలు..

ఉ.3-45 మంగళవాయిద్యాలు
ఉ.4-00 సుప్రభాతం
ఉ.5-00 ప్రాతఃకాల పూజ
ఉ.6-00 నుండి 11-45 వరకు శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
ఉ.11-45 నుంచి మ.12-00 వరకు శ్రీస్వామివారికి మహానివేదన (దర్శనం లేదు)
మ.12-30 నుంచి సా.6-00 వరకు శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
సా.6-00 ప్రదోశపూజ (లఘుదర్శనం)
సా.7-00 నుంచి రా.9-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
రా.9-00 నుంచి రా.10-00 వరకు శ్రీస్వామివారి నిశిపూజ (లఘుదర్శనం)
రా.10-00 నుంచి రా.10-30 వరకు శ్రీస్వామివారి పవళింపు సేవ (దర్శనం లేదు)

కొత్త జిల్లాల్లో 20 శాతం

హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలి

మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

తిమ్మాపూర్: కొత్త జిల్లాల్లో ఉద్యోగులు తక్కువ ఉండడం వల్ల పాలన పరంగ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాల్లో ఆర్డర్ టూ సర్వే చేసి కొత్త జిల్లాలకు ఉద్యోగులను బదిలీ చేశారు. కొత్త జిల్లాలకు 20 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని ఇది వరకే ప్రభుత్వానికి విన్నవించాము.ఇది వెంటనే అమలు పర్చాలి. కొత్త, పాత ప్రభుత్వ కార్యాలయాలను పునరుద్ధరించి మరుగుదొడ్లను నిర్మించాలి. మహిళ ఉద్యోగులకు విశ్రాంతి రూమ్‌ను నిర్మించాలి.



ఉద్యోగి వాయిస్

29,30న మున్సిపల్ కార్మికుల టోకెన్ సమ్మె

కరీంనగర్ టౌన్: గ్రేటర్ హైదరాబాద్ మహానగరపాలకసంస్థలో కార్మికులకు సమానంగా ఇతర పట్టణాలు,నగరాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలను చెల్లించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 29,30న రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల టోకెన్ సమ్మెను నిర్వహించనున్నట్లు సీఐటీయు అనుబంధ తెలంగాణ మున్సిపల్ ఉద్యోగులు, కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ రాజమల్లు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్‌లో కూడా తమ యూనియన్ నాయకులు ఆ రెండురోజులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొంటారని చెప్పారు. ఈమేరకు కమిషనర్ కె.శశాంకకు సమ్మె నోటీసును కూడా అందజేశామని, కార్మికులు సమ్మెను విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను చాటాలని కోరారు.

ఇదేం గోస సారు..

- మేత మేయని కడప గొర్రెలు
- వారంలో నాలుగు మృతి
- ఆందోళనలో లబ్ధిదారులు

చొప్పదండి: సబ్సిడీ గొర్రెలతో లబ్ధిదారులు గోస పడుతున్నారు. తక్కువ ధరలకే గొర్లు లభించాయనుకుంటే మొదటికే మోసం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. 35 వేలకే 20 గొర్రెలు వస్తున్నాయని సంబరపడి పోగా వాతావరణ పరిస్థితులు వారికి సమస్య తెచ్చిపెడుతున్నాయి. కడప జిల్లా నుంచి తెచ్చిన గొర్రెలు ఇక్కడ మేత మేయడం లేదని ఫలితంగా బక్కచిక్కి పోతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. దీనికి తోడు వారం రోజుల వ్యవధిలో నాలుగు గొర్రెలు మృతిచెందగా గొర్రెల యజమానులు ఆందోళన పడుతున్నారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సబ్సిడీ గొర్రెలపై కథనం వివరాలకు వెళితే రుక్మాపూర్ గ్రామానికి 75 శాతం సబ్సిడీతో 36 మంది లబ్ధిదారులు గొర్రెల యూనిట్లను జూలై 23న కడప నుంచి తెచ్చుకున్నారు. ఒక్కో యూనిట్‌లో చిన్నవి, పెద్దవి కలిపి మొత్తం 21 గొర్రెలు ఉన్నాయి. స్థానికంగా ఉన్న గొర్రెలతో కలిపి వీటిని కాపరులు ప్రతిరోజు మేపుతున్నారు. కాగా కడప నుంచి తెచ్చిన గొర్రెలు గడ్డిని మేయడం లేదని ఫలితంగా బక్కచిక్కి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రయాణం తర్వాత కోలుకుంటాయని భావించగా 15 రోజులు దాటినప్పటికి గొర్రెలు కోలుకోవడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ఎముండ్ల గట్టయ్యకు చెందిన మూడు గొర్రెలు, వేల్పుల కనకయ్యకు చెందిన ఒక గొర్రె ఇటీవల అనారోగ్యంగో మరణించగా లబ్ధిదారుల్లో ఆందోళన మొదలయింది. పశువైద్య సిబ్బంది కొరతతో గొర్రెలకు సరైన వైద్యం అందడం లేదని ఆందోళన చెందుతున్నార కొత్త యూనిట్ల కోసం వెళ్లేందుకు వెనుకంజ వేస్తున్నారు.



రుక్మాపూర్‌లో సబ్సిడీ గొర్రెలు



మృతిచెందిన గొర్రె

వారంలో మూడు గొర్రెలు మరణించాయి
- ఎముండ్ల గట్టయ్య, రుక్మాపూర్



జూలై 23వ తేదీన కడప నుంచి గొర్రెలను తెచ్చుకున్నాను. ఇంత వరకు మూడు గొర్రెలు అనారోగ్యంతో మరణించాయి. గొర్రెలు వచ్చినాయని ఎంతో సంబరపడి పోతుండగా ఇలా మరణించడంతో ఏమి అర్థం కావడం లేదు. గొర్రెలకు బీమా చేయించాను. బీమా సొమ్మును ఇప్పించి నన్ను ఆదుకోవాలి. వైద్య సిబ్బంది సరిగా పట్టించుకోవడం లేదు.

గడ్డి మేయడం లేదు
- సాయిల్ల పోచయ్య, రుక్మాపూర్



కడప నుంచి వచ్చిన గొర్రెలు గడ్డి మేయడం లేదు. రోజు రోజుకు బక్కపడుతున్నాయి. ఊర్లో గొర్రెలు చనిపోతుంటే భయం అనిపిస్తుంది. గొర్రెలు ఇక్కడికి వచ్చి 15 రోజులు దాటిని ఇంకా అలవాటు పడలేదు. పరిస్థితి ఇలాగే ఉంటే గొర్రెలు బతకడం కష్టమే. ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చినా ఫలితం లేకుండా పోతుంది.

పరిస్థితి చక్కబడుతుంది
- రామకృష్ణ, పశువైద్యాధికారి



గొర్రెలు వచ్చి 15 రోజులు గడుస్తుంది. వాతా వరణంలో కొద్దిపాటి మార్పులతో గొర్రెలకు న్యూమోనియా వస్తుంది. ఇటీవల గ్రామంలో చని పోయిన మూడు గొర్రెలకు న్యూమోనియా సోకి మరణించాయి. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పరిస్థితి అంతా చక్కబడుతుంది. మరణించిన గొర్రెలకు బీమా డబ్బులు ఇప్పిస్తాం.

ఇసుక డంప్‌లపై కొరడా

- 156డంప్‌ల సీజ్ చేసి, టీయండీసీకి అప్పగింత
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



ఇసుక డంప్‌లను ఎత్తిస్తున్న రూరల్ సిఐ, ఎస్‌లు

కొత్తపల్లి: నిల్వచేసిన ఇసుక డంప్‌లపై శనివారం అధికారులు కొరడ ఝులిపించారు.

శని వారం ఆంధ్రజ్యోతిలో పక్కదారి పడుతున్న ఇసుక అనే కథనానికి స్పందించిన అధికారులు సీపీ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు రూరల్ సిఐ శశిధర్, ఎస్ రమేష్ సిబ్బందితో ఎలగందుల గ్రామ పరిధిలోని గూడెం గ్రామ శివారులో డంప్‌ల వద్దకు చేరుకున్నారు. మండల తహశీల్దార్ రాజేందర్ రావు అక్రమ ఇసుక డంప్‌లను గుర్తించి 156 సీజ్ చేశారు.

సీజ్ చేసిన ఇసుక డంప్‌లను టీయండీసీ అధికారులకు అప్పగించి పోలీసుల సహకారంతో ఇసుకను తరలిస్తున్నారు.

'కోదండరాం శాంతి యాత్రను అడ్డుకోవద్దు'

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: దేశచరిత్రలో స్వేచ్ఛా వాయువులను పీల్చుకోనివ్వని ఎమర్జెన్సీ వాతావరణాన్ని, బంగారు తెలంగాణలో కి రానివ్వద్దని శాంతియుతంగా నిర్వహించే సమావేశాలకు, ర్యాలీలకు అడ్డుపడడం సహించరానిదని, అలాంటి పరిస్థితి రాకుండా ముఖ్యమంత్రి నిర్దేశించాలని, లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

కోదండరాంను అడ్డుకున్న శక్తులకు బుద్ధి చెప్పాల్సిన యంత్రాంగం కోదండరాంనే అరెస్టు చేయడం దారుణమని లోక్‌సత్తా పేర్కొంది. తెలంగాణరాష్ట్రమైనా, భారతదేశమయినా నియంతృత్వ పోకడలను వ్యతిరేకిస్తే తప్ప భావితరాలకు భవిష్యత్తు లేదని లోక్‌సత్తా పేర్కొంది. భావ ప్రకటన స్వేచ్ఛకు ఎవరు భంగం కలిగించినా క్షమించవద్దని ప్రజాస్వామ్య ప్రియులు ఖండించాలని లోక్‌సత్తా జిల్లా బాధ్యులు ఎన్ శ్రీనివాస్, ప్రకాశోహోల్లా, చంద్రప్రభాకర్, గంగాధర్, నారాయణ, ముజఫర్, మనోహర్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు. కోదండరాం రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు పర్యటించడం లేదని లోక్‌సత్తా పేర్కొంది.

నాలుగు ఓవర్ లోడ్ లారీలు సీజ్

తిమ్మాపూర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రవాణ శాఖ ఓవర్ లోడ్‌తో వెళ్లే లారీలపై దాడులు కొనసాగుతున్నాయి. పెద్దపల్లి ఎంవిఐ నాగలక్ష్మి, సిబ్బంది ఆధ్వర్యంలో కరీంనగర్ నాలుగు ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలను పట్టుకొని తిమ్మాపూర్‌లోని రవాణా శాఖ కార్యాలయానికి తరలించారు. ఇందులో రెండు ఇసుక, రెండు గ్రానైట్ లారీలు ఉన్నాయని, ఇప్పటి వరకు 94 ఓవర్ లోడ్ లారీలను సీజ్ చేసినట్లు కరీంనగర్ రవాణ శాఖ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ హైవేపై శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయలయ్యాయి. తాడికల్‌కు చెందిన కొత్త లక్ష్మారెడ్డి, భగవాన్‌రెడ్డిలు కలిసి ఎడ్ల బండిపై పొలం దగ్గరకు వెళ్తుండగా హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్లే లారీ ఎడ్ల బండిని ఢీ కొట్టింది. దీంతో ఇద్దరికి గాయాలు కావడమే కాకుండా ఎద్దులకు కూడా గాయాలయ్యాయి. సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎల్ శ్రీను తెలిపారు.

ఐదుగురి బైండోవర్

కరీంనగర్ క్రైం : గణేశ్, బక్రీద్ పండగల సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా కరీంనగర్ మండలంలోని ఐదుగురు సస్పెక్ట్ షీటర్, రౌడీ షీటర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు శనివారం తహసిల్దార్ బైండోవర్ చేశారు. అల్లం జైపాల్‌రెడ్డి, సుందరగిరి శ్రీనివాస్ అలియాస్ ఆటో శ్రీనివాస్, ఇజ్జగిరి తిరుపతి, తుమ్మ అశోక్, మారం సంపత్‌లను కరీంనగర్ తహసిల్దార్ ఎదుట హాజరుపర్చి ఎలాంటి గొడవలు, అల్లర్ల సంఘటనలకు పాల్గొనకుండా బైండోవర్ చేశారు.

మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ యువజన సంఘం

సుభాష్‌నగర్: అంబేద్కర్ భవన సముదాయానికి పద్మనగర్‌లోని రెండెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడం పట్ల తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి మహేశ్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవన సముదాయంలో కమ్యూనిటీ హాల్, లైబ్రరీ హాల్, ఫంక్షన్ హాల్, దుకాణాల సముదాయ నిర్మాణం కోసం మంత్రి ఈటల రాజేందర్ రూ. 2 కోట్ల నిధులు కేటాయించారని పేర్కొన్నారు. 13న నగరంలోని ఆర్అండ్‌బి గెస్టు హౌజ్‌లో జిల్లాలోని దళిత సంఘాల సమావేశాన్ని నిర్వహిస్తారని తెలిపారు. సూచనలు ఇవ్వాలని కోరారు.

మట్టి గణపతులనే పూజిద్దాం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కరీంనగర్ కల్చరల్: జలాశయాల పరిరక్షణకు మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడదామని బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి, మహాశక్తి ఆలయ నిర్వాహకుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం మహాశక్తి ఆలయంలో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి గణపతిని పూజిద్దాం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం సమితి అధ్యక్షుడు తోట లక్ష్మన్‌రావు మాట్లాడారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు పాత వెంకటనర్సయ్య, సహకార్యదర్శి రాపర్తి వెంకటేశం, గాదె నీలకంఠం, మంచాల సుధాకర్, పెద్ది మల్లేశం, ఎల్లెంకి మనోహర్, పాలె్తెపు భూమయ్య, మంచాల కిషన్, సామ నారాయణ, ముదుగంటి సుధాకర్‌రెడ్డి, లక్ష్మినారాయణ అంజయ్య, అర్చకులు శ్రీధరశర్మ, శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి కవి సమ్మేళనం వాల్ పోస్టర్



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్ జిల్లా తెలంగాణజాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే కవి సమ్మేళనం వాల్‌పోస్టర్ రాంచంద్రాపూర్ కాలనీలోని జిల్లా కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. జాగృతి రాష్ట్ర కార్యదర్శి నంది శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ జాడి శ్రీనివాస్ మాట్లాడారు. 27న సాయంత్రం 4 గంటల నుంచి కవి సమ్మేళనం ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాలసంకుల అనంతరావు, మహిళా జాగృతి జిల్లా కన్వీనర్ అంకం శివరాణి, గన్నమనేని రంగారావు, పీఆర్ఓ పుల్లూరి రవీందర్, జాగృతి బాధ్యులు జలజ, రమాదేవి, నిర్మల, స్వాతి, మ్యాకల తిరుపతి, రాము, శ్రావణ్, రవితేజ, పాక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థి ఉద్యమాల రథసారధి ఎఐఎస్ఎఫ్'



జెండా ఎగుర వేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

టవర్‌సర్కిల్: ఉద్యమాల రథసారధి ఏఐఎస్ఎఫ్ అని డాక్టర్ శౌరయ్య కొనియాడారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమాన్ చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నేత పైడిపల్లి రాజు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, బోనగిరి మహేందర్, ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి పులి రాకేష్, నూనవత్ శ్రీనివాస్, కసిరెడ్డి రోహిత్, అంబ్రిష్, కనకం వంశీ, రాజ్‌కుమార్, కార్తీక్, సందీప్, సాయికృష్ణ, వినయ్, అవినాష్, వెంకటసాయి, యజ్ఞ, నరేష్, రాము, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో కృష్ణాష్టమి సంబరాలు



వివేకానందలో వేషధారణల్లో పాల్గొన్న చిన్నారులు



సిద్ధార్థ స్కూల్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



బృందావన్ హైస్కూల్‌లో..

కరీంనగర్ కల్చరల్: నగరంలోని పలు విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు గోపికా కృష్ణుల వేషాధారణలతో హాజరై సందడి చేశారు. నాటికలు, నృత్యాలు, ఆటాపాటలు, ఉట్టి వేడుకలతో కనువిందు చేశారు. ఆయా సంస్థల్లో యాజమాన్యం, ఉపాధ్యాయులు కృష్ణాష్టమి ప్రాధాన్యతను, పండగ పరమార్థాన్ని వివరించారు. విద్యార్థులు నాటికలు, నృత్యాల రూపంలో ప్రదర్శించిన శ్రీకృష్ణుని జీవిత విశేషాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

● సిద్ధార్థలో..

మంకమ్మతోట సిద్ధార్థ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు దాసరి శ్రీనివాస్ రెడ్డి, దాసరి జగత్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

● భగవతి, అర్విన్‌ట్రీలలో..

భగత్‌నగర్‌లోని భగవతి, అర్విన్‌ట్రీ పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో విద్యాసంస్థల చైర్మన్ బి రమణారావు, డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

● వివేకానందలో..

భగత్‌నగర్ వివేకానంద విద్యానికేతన్‌లో డైరెక్టర్ సౌగాని అనుదీప్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఏవో తుంగాని సంపత్, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

● మానేరులో..

పద్మనగర్, మంకమ్మతోట మానేరు పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో చైర్మన్ కడారు అనంతరెడ్డి, డైరెక్టర్ కె సునీతారెడ్డి, హెచ్ఎంలు సీపీ జాన్సన్, రాజు పాల్గొన్నారు.

● వాణినికేతన్‌లో..

ముకరంపురలోని వాణినికేతన్‌లో కోలాట నృత్యాలు, ఉట్టి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో చైర్మన్ సీహెచ్ అయోధ్యరామారావు, సెక్రటరీ రేణుక, ఏవో ప్రకాశ్‌రావు, ప్రిన్సిపాల్ హెన్రీ పాల్గొన్నారు.

● బృందావన్ హైస్కూల్‌లో ..

నగరంలోని బృందావన్ హైస్కూల్‌లో చిన్నారులు గోపికాకృష్ణుల వేషధారణల్లో హాజరై సందడి చేశారు. కార్యక్రమంలో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ హరిచరణ్, మౌనిక పాల్గొన్నారు.



సిద్ధార్థలో వేషధారణల్లో చిన్నారులు



భగవతి, అర్విన్‌ట్రీలో చిన్నారులు..



వాణినికేతన్‌లో కోలాటం ఆడుతున్న చిన్నారులు



మానేరు పాఠశాలలో ఉట్టి వేడుకలు

లైబ్రేరియన్ డే వేడుకలు



ముదుగంటిని సన్మానిస్తున్న సమాచార పౌర సంబంధాల ఉపసంచాలకుడు వెంకటేశ్వర్‌రావు

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్‌లోని సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ 125వ జన్మదినం సందర్భంగా లైబ్రేరియన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు వెంకటేశ్వర్‌రావు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ప్రతి వ్యక్తి నిత్యం గ్రంథాలయానికి వెళ్లే అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ముదుగంటి సుధాకర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పౌర సంబంధాల అధికారి కనకయ్య, బొప్ప శ్రీహరి, తోట లక్ష్మన్‌రావు, రాపర్తి వెంకటేశం, గిరిబాబు, వాసు, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: లైబ్రేరియన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శాతవాహన లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని లైబ్రేరియన్ కృష్ణారెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ షియాలి రామమిత్ర రంగనాథన్ లైబ్రరి రంగంతో పాటు వివిధ రంగాలలో ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డి రవీందర్‌రావు, తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ పి నితిన్, విశ్రాంత ఉపన్యాసకుడు డాక్టర్ బి రమేశ్, ఉపన్యాసకులు వై సత్యనారాయణ, యువి రఘురాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు
దరఖాస్తుల ఆహ్వానం

టవర్‌సర్కిల్: నగరంలోని పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) స్కిల్ ప్రో ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా కంప్యూటర్స్, కస్టమర్ రిలేషన్ ఫుడ్ బేవ్రెజ్, కోర్సులతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాసం, ఇంటర్వ్యూ స్కిల్స్ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ కో ఆర్డినేటర్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ అనంతరం 100 శాతం ఉద్యోగావకాశం కల్పించడం జరుగుతుందన్నారు. దీనికి కనీస విద్యార్హత 10వ తరగతి, ఆపై చదువుతున్న యువతి, యువకులు అర్హులన్నారు. నగరంలోని 18 నుంచి 35 సంవత్సరాల లోపు గల యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కాల పరిమితి 90 రోజులు ఉంటుందని, అడ్మిషన్ కోసం విదార్హత సర్టిఫికెట్‌తో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్సు కాపీలు, నాలుగు పాస్‌ఫోటోలు జత పర్చాలని తెలిపారు. ఇతర వివరాలకు 8143909509 నెంబర్‌కు సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి. WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

సర్వాయి పాపన్న ఉత్సవాలను విజయవంతం చేయాలి

● పాపన్న జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

సైదాపూర్: ఈనెల 17, 18న జరిగే సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు పైడిపెల్లి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈనెల 17న సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట గ్రామంలో గల కొమ్ముగుట్ట వద్ద ఉన్న సర్వాయిపాపన్న విగ్రహం వద్ద ఘనంగా పాపన్న జయంతి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అంబటి రమేష్‌గౌడ్, బుర్ర నర్సయ్యగౌడ్, బొమ్మగాని రాజుగౌడ్, అనగోని లక్ష్మయ్యగౌడ్, అనగోని వెంకట్రాజంగౌడ్, అనగోని రాజయ్యగౌడ్, కొండ మల్లయ్యగౌడ్, దొనికెన రమేష్‌గౌడ్, శ్రీనాథ్‌గౌడ్, శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారు'

జమ్మికుంట: వైద్యాన్ని వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దళారులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారుల ఫోరం మండలి అధ్యక్షుడు నోముల మహేందర్‌రావు, ఉపాధ్యక్షుడు శ్రీధర్‌రావులు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అరకొర సౌకర్యాల మధ్య ఆసుపత్రుల నిర్వాహణ కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్యాధికారి చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటం సరికాదన్నారు. మెడికల్ షాపుల్లో సౌకర్యాలు లేకపోవడం, ఫార్మసిస్ట్‌లు ఉండకపోవడం, దీనికి తోడు వారానికి నలుగురు వైద్యులను పిలిపిస్తూ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలో వైద్య వ్యాపారంపై ఆరోగ్యశాఖ మంత్రి, ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్ పట్టణంలోని కిందివాడకు చెందిన పంజాల కొంరయ్య తాటి చెట్టుపై నుంచి పడడంతో తీవ్ర గాయాలైనట్లు శనివారం స్థానికులు తెలిపారు. కొంరయ్య వృత్తిలో వరంగల్ రోడ్‌లోని తాటివనంలో తాటి చెట్టు ఎక్కి కల్లు గీసి దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడడంతో తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు. కొంరయ్యను వెంటనే చికిత్స నిమిత్తం 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కోదండరాం అరెస్టు హేయమైన చర్య

వీణవంక: జేఏసీ నాల్గవ దశ స్ఫూర్తి యాత్రలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు గాను కోదండరాంను అరెస్టు చేయడం హేయమైన చర్య అని టీజేఏసీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ముందస్తు అనుమతి తీసుకొని నిర్వహిస్తున్న యాత్రను అడ్డుకోవడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. జేఏసీ అడుగుతున్న ప్రశ్నాలకు ప్రభుత్వం జవాబు చెప్పకుండా నిరంకుశ విధానాలను అవలంభిస్తుందన్నారు. కార్యక్రమంలో సంపత్‌గౌడ్, శంకర్‌రెడ్డి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం

హుజూరాబాద్ టౌన్: ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి లంకదాసరి కళ్యాణ్ మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న లక్నో బెనారస్ విశ్వవిద్యాలయంలో కొంతమంది విద్యార్థుల చేత ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడుతున్నమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలపై కార్యక్రమాన్ని రూపొందించి ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతమన్నారు. కార్యక్రమంలో మాతంగి సురేష్, సంగాల వినయ్, రామారపు వెంకటేశ్, లంకదాసరి రాహుల్, రమ్య, శిరీష, మానస ఉన్నారు.

నియామకం

జమ్మికుంట రూరల్: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడిగా వేల్పుల వెంకటేశ్వర్లను నియమించినట్లు మండల అధ్యక్షుడు గుడూరి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. తమ నియామకానికి కృషి చేసిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అధికారులు రైతుల భూములపై అవగాహన కలిగి ఉండాలి

● మొక్కలు నాటడమే కాదు.. వాటిని సంరక్షించాలి ● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్..సింగాపూర్‌లో మొక్కలు నాటుతున్న కలెక్టర్

హుజూరాబాద్ రూరల్: గ్రామ రెవెన్యూ అధికారులు రైతుల భూములపై అవగాహన కల్గి ఉండాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని కేసీ క్యాంపులో భూ సర్వేపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వివరాలను సరి చూసుకోవాలని ఆయన సూచించారు. సర్వే నంబర్లపై సమస్యల గూర్చి సరిచేసి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సాదాబైనామాల ద్వారా దరఖాస్తులు చేసుకున్న రైతులకు 15రోజుల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జేసీ బద్రినాయక్, డీఆర్వో అయేషామస్రత్‌ఖానం, ఆర్డీవో బోయపాటి చెన్నయ్య, ఐదు మండలాల తహసీల్దార్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. శనివారం మండలంలోని సింగాపూర్ గ్రామంలోని రాకాసి గూళ్ల వద్ద రెండో విడత హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం మూడో విడతలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 10లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో ఇంటింటికి పది మొక్కలు నాటి హరితహారాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. రెవెన్యూ అధికారులు గ్రామాల్లో అసైన్డ్ భూములు, శిఖం భూములు గుర్తించి మొక్కలు నాటాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జేసీ బద్రి శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్‌రావు, ఆర్డీవో బోయపాటి చెన్నయ్య, ఏపీడీ గూడూరి రాంరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముంతాజ్‌అలీ, ఎంపీపీ వొడితెల సరోజనాదేవి, ఎంపీడీవో ఉషశ్రీ, ఎస్ఐ లింగారెడ్డి, వైద్య సిబ్బంది సదానందం, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువజన దినోత్సవం

హుజూరాబాద్ రూరల్: అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మండలంలోని చెల్పూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యువజన సంఘాల సమితి నియోజకవర్గ ఇన్‌చార్జి వంతడుపుల అన్వేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా సాగలన్నారు. విద్యార్థులకు అవసరమైన ప్రణాళికలను రూపొందించి వారి శ్రేయస్సుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో బొందారపు అజయ్‌కుమార్, శోభారాణి, సాయిబాబా, బాబు, శ్రీకాంత్, అఖిల్, దేవేందర్, రాజు, అరుణ్, వంశీ, నాగులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కూలీ మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి రామయ్య (60) అనే వృద్ధ కూలీ శనివారం గుండె పోటుతో మృతి చెందాడు. రామయ్య మధ్యాహ్నం పొయ్యిల కట్టెల కోసం గ్రామ శివారులోకి వెళ్లాడు. కట్టెలు తీసుకొని తిరిగి వస్తున్న క్రమంలో గుండె పోటు రావడంతో అక్కడికక్కడే కుప్ప కూలి మృత్యువాత పడ్డాడు.

మృతుడిది నిరుపేద కుటుంబం అని, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

మాకు బస్సు సౌకర్యం కల్పించండి..

● సైదాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు


ఆటోలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు(ఫైల్)

సైదాపూర్: మోడల్ స్కూల్‌కు వెళ్లేందుకు మాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని ఆర్టీసీ అధికారులను విద్యార్థులు వేడుకుంటున్నారు. మండలంలోని దుద్దెనపెల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామాల నుంచి ప్రతి రోజూ సోమారం గ్రామంలో గల మోడల్ స్కూల్‌కు దాదాపుగా 70నుంచి 80మంది విద్యార్థినీ, విద్యార్థులు వెళ్తుంటారు. దుద్దెనపెల్లి గ్రామం నుంచి సోమారం మోడల్ స్కూల్‌కు దాదాపుగా 7కిలోమీటర్లు ఎక్లాస్‌పూర్ గ్రామానికి 5కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీంతో విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఆటోలు, సైకిళ్లపై వెళ్తున్నారు. ప్రయివేట్ వాహనాలపై వెళ్లితే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిందడ్రులు ఆవేదన చెందుతున్నారు.

ఆదర్శ పాఠశాలలో ఉన్న బాలికల హాస్టల్ ప్రారంభం కాకపోవడంతో బాలికలు సైతం ఇంటి వద్ద నుంచే వచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలానికి ఒక ఆదర్శ పాఠశాల మంజూరు చేసి, నిర్మించారు. కానీ వసతులు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. దుద్దెనపెల్లి నుంచి ఎక్లాస్‌పూర్ మీదుగా ఉదయం, సాయంత్రం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఎక్లాస్‌పూర్ గ్రామం మీదుగా దుద్దెనపెల్లికి ఆర్టీసీ బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


హుజూరాబాద్‌లో శ్రీకృష్ణగోపిక వేషధారణలో విద్యార్థులు

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

హుజూరాబాద్ టౌన్: పట్టణంలోని గ్రీన్‌సెడ్జ్, విజ్ఞాన్ నెక్ట్స్‌జెన్ పాఠశాలలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఓపిక, శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉట్లు కొట్టి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు రఘుపాల్, ఏనుగు మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్, శ్రీనివాస్‌పటేల్, విజయ్‌పాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ అరవింద్‌రెడ్డి, విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్లు మాడ తిరుపతిరెడ్డి, దాసరి కోటేశ్వర్, కొండం శ్రీధర్‌రెడ్డి, బండి నిరంజన్, ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మికుంట వాక్స్‌పాప్‌లో..

జమ్మికుంట: పట్టణంలోని వాక్స్‌పాప్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రతాప్‌రెడ్డి, సంతోష్‌రావు, సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి పాల్గొన్నారు.

న్యూ మిలినీయంలో..

జమ్మికుంట రూరల్: పట్టణంలోని న్యూ మిలినియం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



ఉట్టి కొడుతున్న చిన్నారులు

నేడు నగరంలో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్‌నగర్: నగరంలో టౌన్-5 సెక్షన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు టౌన్ ఏడీఈ అశోక్ (ఆపరేషన్) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాపువాడ, మారుతినగర్, శనివారం మార్కెట్, అశోక్‌నగర్, వెంకటసాయి థియేటర్ ఏరియా, రూరల్ పోలీస్‌స్టేషన్ ఏరియా, టౌన్-1 పరిధిలో డాక్టర్స్ స్ట్రీట్, సవరన్ స్ట్రీట్, వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేరేళ్ల ఘటనలో ఎస్ఐని సస్పెండ్ చేసి

చేతులు దులుపుకున్న ప్రభుత్వం

● టీడీపీ ధర్మపురి నియోజక వర్గ ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న జాడి బాల్‌రెడ్డి

కొత్తపల్లి: నేరేళ్ల ఘటనలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఎస్ఐని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుందని టీడీపీ ధర్మపురి నియోజక వర్గ ఇంచార్జి జాడి బాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చింతకుంట గ్రామంలో మండల టీడీపీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాధితులందరూ ఎస్సీనే ఈ చర్యకు పాల్పడ్డాడని మీడియా ద్వారా పత్రికల ద్వారా తెలియజేస్తున్నా కూడా మంత్రి కేటీఆర్‌కు కనపించడం లేదా అని ప్రశ్నించారు. ఎస్సీతో పాటు బాధ్యులందరిని సస్పెండ్ చేయాలని, బాధితులకు పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లారీల కింద చనిపోయిన వారికి పదిలక్షలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రాత్రిపూట ఇసుక లారీలను నడబకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి, కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల నుంచి ఎత్తి పోతల ద్వారా ఉత్తర తెలంగాణలోని జిల్లాలకు వ్యవసాయానికి నీరు ఇవ్వడానికి బారి బహిరంగ సభను ఏర్పాటు చేశారన్నారు. జనాన్ని తరలించడానికి ఆర్టీసీ బస్సులను ఉపయోగించడం వల్ల ప్రజలను ఇబ్బంది పెట్టారని, దూర ప్రయాణం చేసేవారు, గ్రామాల నుంచి వచ్చేవారు అత్యవసర పనులు ఉన్నవారు రెండు రోజులు అవస్థలు పడ్డారని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల కాంతయ్య, ప్రధాన కార్యదర్శి కత్తుల లక్ష్మణ్, యువత అధ్యక్షుడు గొల్లె అమర్‌నాథ్, ఒంటరి లక్ష్మణ్, దుర్గం చంద్రశేఖర్, గొల్లపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వే హోమియో కేర్ ప్రారంభం


ఆసుపత్రిని ప్రారంభిస్తున్న డాక్టర్ వి భూంరెడ్డి

సుభాష్‌నగర్: నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఎదురుగా డాక్టర్ శ్రీదేవి(సౌమ్య) బీహెచ్ఎంఎస్ ఏర్పాటు చేసిన వే హోమియో కేర్ హాస్పిటల్‌ను ఐఎంఎ జాతీయ ప్రతినిధి డాక్టర్ వి భూంరెడ్డి, డాక్టర్ ఎడవెల్లి విజయేంద్రరెడ్డి, వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలపై పలు సవాళ్లను ఎదుర్కొంటున్న మానవాళికి హోమియోపతి వైద్యం తనదైన ముద్ర వేసుకుంటుందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నగరంలోని సివిల్ హాస్పిటల్ రెండవ గేట్ ఎదురుగా 'వే హోమియో కేర్' నూతన హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెండి శ్రీలతచంద్రశేఖర్, వైద్యుల అంజన్‌కుమార్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ సునీల్‌రాజు, డాక్టర్ గౌతమ్, డాక్టర్ అహ్మద్, ఈద కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సుందర సత్సంగ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

సుభాష్‌నగర్: సుందర సత్సంగ్ ఆధ్వర్యంలో 14న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు సత్సంగ్ అధ్యక్షుడు దారం వినోద్ తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉదయం 7 గంటలకు గోమాత పూజ, 8 గంటలకు పలపంచామృత అభిషేకం నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు శ్రీకృష్ణ, రాధ గోపికల వేషధారులు, కోలాటాలు, నృత్యాలతో శోభాయాత్రను నిర్వహిస్తారని తెలిపారు. రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు భజనలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, రాత్రి 12 గంటలకు 108 రకాల ప్రసాదాలు, శ్రీకృష్ణ భగవానునికి నివేదన చేస్తారని తెలిపారు. సమావేశంలో రాచర్ల వసంతం, పాత కాశీనాథం, కత్తురోజు రాజమణి, కందుకూరి గౌరీమోహన్, మంచాల తార, మంచాల సుగుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

మనగుడి.. ఆలయ శుద్ధి..

కరీంనగర్ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న మన గుడిలో భాగంగా శనివారం తొలి రోజు ఆలయాల శుద్ధి చేపట్టారు. గణేశ్‌నగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పవిత్ర గంగ, కావేరి నదీ జలాలతో గోపుర, ధ్వజ స్తంభ, ఆలయ శుద్ధి చేసి గులాబీజలం, సుగంధ ద్రవ్యాలతో విగ్రహాలను శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు వినీత్‌శర్మ, టీటీడీ ప్రోగ్రాం ఆఫీసర్ టి గోపిబాబు, కరీంనగర్ ఇన్‌చార్జి మేనేజర్ మేకల శ్రీనివాస్, రమేశ్, ఆలయ సభ్యులు కొలిపాక అంజయ్య, ఉప్పల రామేశం, బొద్ద ప్రభాకర్, ఎం వెంకటరామారావు, సత్యలక్ష్మి, అనసూయ పాల్గొన్నారు.

● నేడు నగర సంకీర్తన..

మనగుడిలో ఆదివారం ఉదయం 6 గంటలకు గణేశ్‌నగర్ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం నుంచి నగర సంకీర్తన ఉంటుందని, భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

ఇందుర్తిలో భూములను పరిశీలించిన జేసీ

చిగురుమామిడి:మండలంలోని ఇందుర్తి గ్రామంలో శనివారం వరద కాలువ నిర్మాణంలో ముంపునకు గురయ్యే భూముల రికార్డులను జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ పరిశీలించారు. భూ ముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరిహద్దులను పరిశీలించారు.

పారమితలో స్వాతంత్ర్య సంబరాలు


నాటిక రూపంలో ప్రదర్శిస్తున్న చిన్నారులు

కరీంనగర్ కల్చరల్: స్థానిక మంకమ్మతోట పొన్నం కాంప్లెక్స్ పారమిత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వాతంత్ర్యం మనకు ఎలా సిద్ధించిందిన తీరును నాటిక ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించారు. నాయకులైన గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, గోపాలకృష్ణ గోఖలే, బ్రిటిష్ నాయకుల వేషధారణలతో వారి మాటలను సంభాషణ రూపంలో తోటి మిత్రులకు అవగాహన కల్పించారు. సన్నివేశాలు చూపరులలో జాతీయ భక్తి భావాన్ని పెంచాయి. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎక్స్‌ప్లోరికా ప్రిన్సిపల్ శర్మిష్ఠ మాట్లాడుతూ విద్యార్థులందరు మన దేశాన్ని అభివృద్ధి చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు, డైరెక్టర్స్ అనూకర్‌రావు, వినోద్‌రావు, రశ్మిత, రాకేష్, ప్రిన్సిపాల్స్ ఎం ఎంపి తివారి, కోఆర్డినేటర్స్ అరుణ, హేమ, శ్రీలత, ఉపాధ్యాయులు ఎం శ్రీలత, కోయి రాంబాబు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

యజ్ఞవరాహ స్వామి క్షేత్రంలో దీపోత్సవం

కరీంనగర్ కల్చరల్: జిల్లా కేంద్రంలోని బొమ్మకల్ రోడ్‌లో గల శ్రీయజ్ఞ వరాహ క్షేత్రంలో రెండో శనివారం సందర్భంగా దీపోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సుందరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను అందంగా దీపాలను నిలిపి ప్రత్యేక పూజలు జరిపారు. పదార్చన, సంకీర్తన సేవ అనంతరం ఉత్సవ మూర్తులను ఆలయ మాడవీధుల్లో (తిరువీధి ఉత్సవం) ఊరేగించారు. ఏకాంత సేవ తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్వవైదిక సంస్థానం కులపతి శ్రీభాష్యం విజయసారధి, ఉపకులపతి ఎస్‌బి వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కల్తీ వస్తువులకు అడ్డగా కరీంనగర్

● సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు

టవర్‌సర్కిల్: కల్తీ వస్తువులను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో వ్యాపారులు చెలగాటం ఆడుతున్నారని వీరిని అరికట్టడంలో ఫుడ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. నగరంలో యదేచ్ఛగా కల్తీ వస్తువులను వ్యాపారులు అమ్ముతున్నారని పేర్కొన్నారు. ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నా ఫుడ్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తెలుతూ తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే శాఖపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కల్తీ వ్యాపారాన్ని అరికట్టుకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఫుడ్ అధికారుల కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం

కరీంనగర్ కల్చరల్: స్థానిక పొన్నం కాంప్లెక్స్‌లోని గ్రౌండ్‌లో శనివారం పొన్నం రాజేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సహస్ర మహా చండీ యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఐదు రోజులుగా హవనాలు కొనసాగుతుండగా చివరి రోజు శనివారం యాగం, పూర్ణాహుతి శాస్త్రోక్తంగా జరిగాయి. యాగాన్ని బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి జరిపించారు. అనంతరం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, జీఎస్ ఆనంద్, గుగ్గిళ్ల శ్రీనివాస్‌గౌడ్, లింగంపెల్లి సత్యనారాయణ, పల్లె నారాయణగౌడ్, పరమేశ్వర్ గురుస్వామితోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి సరుకుల పంపిణీ


పండ్లు పంపిణీ చేస్తున్న సీఐ శ్రీనివాసరావు, కార్పొరేటర్ శ్రీకాంత్

సుభాష్‌నగర్: నగరంలోని మంకమ్మతోటకు చెందిన షంషాద్దీన్, శ్రీలత దంపతుల కుమారుడు సయిస్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నగరంలోని నియో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి సరుకులు పంపిణీ చేశారు. ఒక క్వింటాల్ బియ్యంతో పాటు నెలకు సరిపడే నిత్యావసర వస్తువులను 1వ టౌన్ సీఐ తుల శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్‌ల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో శ్రావణ్, రాజు, షక్రుద్దీన్, అలిషా, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, ఆర్ కృష్ణయ్యల చిత్రపటాలకు క్షీరాభిషేకం

గణేశ్‌నగర్: పేద బీసీ విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్య మించిన ఆర్ కృష్ణయ్య చి త్రపటాలకు జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	88863 61515
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

ఆంధ్రజ్యోతి
5★
మానకొండూర్
ఆదివారం 13 ఆగస్టు 2017
మానకొండూర్ । తిమ్మాపూర్ । శంకరపట్నం । గన్నేరువరం । చిగురుమామిడి

ఎల్ఎండీలో కోతుల బెడద

తిమ్మాపూర్: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో కోతుల బెడద కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కాలనీలో ఎక్కడ చూసిన తండోపతండాలుగా కోతుల వీరవిహారం చేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలన్న కాలనీవాసులు భయపడుతున్నారు. ఇంటి తలుపులు తెరిచిఉంటే చాలు ఇంట్లోకి చొచ్చుకొని వచ్చి పప్పులు, పండ్లు, వాటికి ఏవి దొరికితే వాటిని ఎత్తుకెళ్లి తింటూ ఉంటాయి. డబ్బులు, డబ్బాలనే ఎత్తుకెళ్లడం, ఎవరైనా వాటిని తరిమే ప్రయత్నం చేస్తే వారిపైకి ఎగబడుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. కాలనీవాసులు ఆరు బయట ఉతికిన బట్టలు అరెసుకున్న బట్టలను లాక్కెళ్లి ఎక్కడో పడేస్తాయి. కాలనీలోని రహదారులపై వచ్చేపోయే వారిపైకి వెళ్లడం ద్వారా వారు కింద పడి గాయల బారినపడుతున్నారు. కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన విద్యార్థులు భయపడుతూ బడికి వస్తుంటారు. కాలనీవాసులు ఇండ్ల నుంచి బయటికి రావాలంటే బయపడుకుంటూ వస్తున్నారు. అధికారులు, గ్రామ పంచాయతీ వా రు కాలనీపై శ్రద్ధ ఉంచి తక్షణమే కోతుల బెడద నుంచి కాపాడాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.


కాలనీలో కోతుల వీరవిహారం

● ఇంట్లో నుంచి బయటికి రాలేకపోతున్నాం...
- అల్గోట ముత్యమ్మ



కాలనీలో కోతుల బెడద ఎక్కువైపోయింది. తలుపు తెరిస్తే చాలు పిండి, బియ్యం, పప్పులు, తినుబండారాలు ఎవ్వి దొరికితే వాటిని తీసుకు పో తాయి.వాటిని కొట్టడానికి వెళితే పైపైకి వస్తాయి. భయం తో తలుపులు వేసుకొని అవి పోయే వరకు ఇంట్లోనే ఉంటాం.

● బట్టలు ఆరేసుకోలేకపోతున్నాం...
- రాజ్యలక్ష్మి



ఉతికిన బట్టలు బైట అరెసుకోలేకపోతున్నాం. చీరలు లాక్కెల్లి పైన కప్పుకొని అడుకుంటూ ఉంటాయి. చింపేస్తాయి, బయట కూర్చొలేకపోతున్నాం.ఉదయం, సాయంత్రం వాకిలి కూడ ఊడ్చోకోలేకుండా చేస్తున్నాయి. చెట్లపైకి ఎక్కి ఇండ్లపైకి దుంకుతూ ఉంటాయి.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

● హుజూరాబాద్ రూరల్ సీఐ ఎ రవికుమార్

శంకరపట్నం: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు విధి నిర్వాహణలో సక్రమంగా పనిచేయాలని సూచించారు. గ్రామాలలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు పోలీస్ స్టేషన్లో అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలు అనుమతి లేకుండా పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా రైతులు ఇళ్లకు తాళం వేసి పొలం పనులకు వెళ్లితే పోలీసులకు సమాచారం అందిస్తే గస్తీ నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట ఎస్ఐ ఎల్ శ్రీను ఉన్నారు.

శ్రీకృష్ణజన్మాష్టమి రథయాత్రను విజయవంతం చేయాలి

చిగురుమామిడి: ఈనెల 14న కరీంనగర్‌లోని ఉజ్వలా పార్కు నుంచి గీతా భవన్ చౌరస్తా వరకు కరీంనగర్ జిల్లా అఖిల భారత యాదవ మహ సభ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి రథయాత్రను విజయవంతం చేయాలని శనివారం కరీంనగర్ జిల్లా అఖిల భారత యాదవ మహసభ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల రమేష్‌యాదవ్, కార్యదర్శి మండల జంపయ్య యాదవ్‌లు తెలిపారు. అధిక సంఖ్యలో హజరుకావాలని కోరారు.

ఎస్సీ రుణాలకు బ్యాంకు లింకేజీ

● అధికారులతో మాట్లాడాలని చాడకు శ్రీనివాస్‌గౌడ్ వినతి

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లి, కొండాపూర్, సుందరగిరి గ్రామాలకు బ్యాంకు సౌకర్యం లింకేజీ లేకపోవడంతో ఎస్సీ రుణాలను పొందలేక పోతున్నారని, ఈ విషయంపై జిల్లా లీడ్ బ్యాంకు అధికారులతో మాట్లాడి న్యాయం జరిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్‌గౌడ్ చాడ వెంకట్‌రెడ్డికి చిన్నములుకనూర్‌లో వినతి పత్రం అందించారు.

ఇందుర్తిలో భూములను పరిశీలించిన జేసీ


రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్

చిగురుమామిడి:మండలంలోని ఇందుర్తి గ్రామంలో శనివారం వరద కాలువ నిర్మాణంలో ముంపునకు గురయ్యే భూముల రికార్డులను జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ పరిశీలించారు. భూముల వివరాలు అడిగి, సరిహద్దులను పరిశీలించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేస్తానని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, సర్పంచ్, ఉప ఎంపీటీసీలు, ఆర్ఐ, వీఆర్వోలు, రైతులు తదితరులున్నారు.

పనిచేయని సిగ్నల్ లైట్లు


పని చేయని సిగ్నల్ లైట్

తిమ్మాపూర్: రాజీవ్ రహదారి మార్గంలో మండలం ఎల్ఎండీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన సిగ్నల్ పనిచేయడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై నాలుగు లైన్ల రహదారులు నిర్మించిన కాంట్రాక్టర్లు దీన్ని రిపేరు చేయించడం మరిచారు. ఎల్ఎండీ కాలనీలోకి వెళ్లాన్న, ఎల్ఎండీ కాలనీ నుంచి ఇటు కరీంనగర్, అటు హైదరాబాద్‌కు వైపు వెళ్లాలన్న ఇదే యూటర్న్ పాయింట్. రోడ్డు పక్కనే నీటి పారుదల శాఖకు సంబంధించిన కార్యాలయాలు ఎస్‌బిఐ బ్యాంక్, ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాహనాలతో ఎప్పుడు రద్దీగా ఉండే ఎల్ఎండీ వద్ద వారానికి ఒకటి, రెండు రోడ్డుప్రమాదాలు సంభవిస్తుంటాయి. దీన్ని బాగు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

గన్నేరువరం: గునుకుల కొండాపూర్ గ్రామంలో జెర్సీ డైరీ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించామని డాక్టర్ ప్రతాపరెడ్డి తెలిపారు. పాడి రైతులకు యజమాన్య పద్దతులపై అవగాహన కల్పించామన్నారు. 60 పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ వడ్లకొండ మహేందర్, సూపర్‌వైజర్ జాలిగం శంకర్, జెర్సీ డైరీ ఏజెంట్ గుడాల శ్రీనివాస్, రైతులు ఎల్లయ్య, తాళ్లపల్లి బొందయ్య, రాజయ్య, మల్లేశంలున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

తిమ్మాపూర్: మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ తిమ్మాపూర్ మండలంలోని జూగుండ్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, సీసీ రోడ్లు, పైపులైన్ పనులు, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారని మానకొండూర్ నియోజకవర్గ కార్యాలయం పేర్కొన్నది.

ఒకే కాండం నుంచి రెండు వేర్వేరు చెట్లు


వింత చెట్టు

తిమ్మాపూర్: ఒకే కాండం వెలుపల నుంచి రెండు వేర్వేరు చెట్లు మొలవడం చూపురులను ఆశ్చర్యానికి గురి చే స్తుంది. మం డలంలోని ఎల్ ఎండీ కాలనీలో రో డ్డు పక్కల మొట్టకాయ చెట్టు కాండం ఆకాండంలో పల నుంచి మర్రి చెట్టు మొలవడం చూడడానికి వింత గా కనబడుతుంది. చూపరులను ఆకట్టుకుంటుంది.

వసతి గృహాన్ని కొనసాగించాలి

మానకొండూర్ : కరీంనగర్‌లోని ఉజ్వల పార్క్ వద్ద ఉన్న నాయి బ్రాహ్మణ విద్యార్థి వసతిగృహన్ని కొంత మంది ట్రస్టుగా మార్చుకోవడం సరైందికాదని, వసతి గృహంగానే కొనసాగించాలని మండల నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు నడిగొట్టు కనుకయ్య అన్నారు. మానకొండూర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్‌కు చెందిన వెంకట్‌స్వామి అనే వ్యక్తి ట్రస్టుగా నామకరణం చేసినట్లు తెలిపారు. ట్రస్టును తొలగించి నాయిబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంగా మార్చాలని లేనియెడల జిల్లా వ్యా ప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంజపడుగు నర్సయ్య, నాయకులు నడిగొట్టు శ్రీనివాస్, శంకర్, అంజయ్య, తిప్పబత్తిని రాజేశంలున్నారు.

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాతంగి లింగయ్య

మానకొండూర్: ప్రతిమూడు మాసాలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం అధికారుల గైర్హాజర్‌తో నామమాత్రంగా జరిగింది. ఎంపీపీ మాతంగి లింగయ్య అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగినసర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా మండలంలో 35 వాటర్ ట్యాంకుల పైప్‌లైన్ నిర్మాణం కొనసాగుతుందని డిసెంబర్‌లోగా ఇంటింటికి తాగునీరందిస్తామని ఏఈ శిరీష సభాదృష్టికి తీసుకువచ్చారు.సాదాబైనామ ప్రక్రియ కార్యక్రమంలో పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ కేవి మహేందర్ తెలిపారు. గట్టుదుద్దెనపల్లిలోని శివారు గ్రామమైన శంషాబాద్‌లో రేషన్‌షాపును మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ దేవ సతీష్‌రెడ్డి కోరడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లుతానని తెలిపారు. మండలంలోని ఊటూర్ గ్రామంలో నూతనంగా మంజూరు అయిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలసేకరణ చేయాలని ఏఈ శంకరయ్య తెలిపారు.రాఘవాపూర్, జగ్గయ్యపల్లి గ్రామాలలో ఇంటిపై వెల్లుతున్న తీగలతో పాటు లూస్‌లైన్ల సమస్యలను పరిష్కరించాలనిసర్పంచ్ పాఖాల మమత, ఎంపిటీసీ పప్పు మల్లేశం అధికారులను కోరారు. గుడుంబాను మానేసిన కుటుంబాలకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని ఎక్సైజ్ ఎస్ఐ శశిధర్ తెలిపారు.ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ళనుతనిఖీ చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం డబ్బులు పంపిణీ చేస్తుందని ఏఈ జనార్ధన్ తెలిపారు. హరితహరంలో మొక్కలను నాటిన కూలీలకు డబ్బులు రావడంలేదని వైస్ ఎంపీపీ దేవసతీషరెడ్డి, వేగురుపల్లి, శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి సర్పంచ్‌లు ముద్దసాని శ్రీధర్‌రెడ్డి, ఎరుకల భాగ్య, పాఖాల మమతలో కోరడంతో స్పందించిన ఎంపీడీవో కరక వెంకట్రాంరెడ్డి వారం రోజుల్లో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ మాతంగి లింగయ్య, జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, వైస్ ఎంపీపీ దేవ సతీష్‌రెడ్డి, తహశీల్దార్ కేవి మహేందర్, ఎంపీడీవో కరక వెంకట్రాంరెడ్డి, ఎంఈవో మధుసుదనాచారి, ఏవో సంజీవరెడ్డి, జేఈ రాములు, ఎక్సైజ్ ఎస్ఐ శశిధర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

కన్నీరుమున్నీరు..

భర్త హైదరాబాద్ ఆస్పత్రిలో స్వగ్రామంలో భార్య అంత్యక్రియలు

చిగురుమామిడి: మండలంలోని చిన్నములుకనూర్ రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలైన సంఘటన తెలిసిందే. ఈప్రమాదంతో మర్రి కళావతి తీవ్ర చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ క్రమంలో భర్త కొంరయ్యకు రెండు కాళ్లు విరిగి, లివర్ చెడిపోయి అప స్మారక స్థితిలో ఉండి ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. భార్య కళావ తి అంత్యక్రియలు శనివారం స్వగ్రామంలో జరిగాయి. భార్య మృతి చెందిన విషయం భర్త కొంరయ్యకు ఇ ప్పటి వరకు తెలియక పోవడం విషాదకరం. మృతురాలి కుమార్తెలు రోధించిన తీరుతో గ్రామస్తులు కంట తడిపెట్టారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చాడ...

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై మృతి చెందిన కళావతి కుటుంబ సభ్యులను శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంటజిల్లా రైతు సంఘం అధ్యక్షుడు అందెస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకురాలు గూడెం లక్ష్మి, కొమటిరెడ్డి జైపాల్‌రెడ్డి, పైడిపల్లి మల్లేశం, దుడ్డెల లక్ష్మీనారాయణ, పైడిపల్లి ఎల్లయ్య, కోలరాజయ్య, చిన్నచంద్రయ్యలతో పాటు తదితరులున్నారు.

లలితాపూర్‌లో కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

మానకొండూర్ : మండలంలోని లలితాపూర్ గ్రామంలో శనివారం మండల యాదవ సంఘం అధ్యక్షుడు నల్లెంగి కొమురయ్య అధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం కార్యదర్శి వేల్పుల మల్లయ్యయాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 14న కరీంనగర్‌లోగోకులయాదవ సంక్షేమ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగే శ్రీకృష్ణా జన్మాష్టమీ వేడులకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం కన్వీనర్ గాలినాగరాజు, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షుడు కొమురయ్య యాదవ్, రాజయ్య యాదవ్, సంపత్, రాజమల్లు, మహిళలు పాల్గొన్నారు.

సర్కారు ఇసుక.. పక్కదారి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

డబుల్ బెడ్ రూంలకు ప్రభుత్వం నామమాత్రపు సీనరేజ్ చార్జీలతో ఇస్తున్న ఇసుక అక్రమ మార్గం పడుతున్నది. క్యూబిక్ మీటర్ ఇసుకను 50 రూపాయలకు మాత్రమే ఇస్తుండడంతో ఇసుక మాఫియా దీనిపై కన్నేసింది. రెవెన్యూ, మైనింగ్ అధికారులకు మామూళ్లు ఇచ్చి ఆ ఇసుకను హైదరాబాద్, తదితర ప్రాంతాలకు తరలించి లారీకి రెండు వేల రూపాయల ఖర్చుతో 10 వేల రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఇలా రోజూ వందలాది లారీల ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్లు కట్టి పేదలకు అందించాలని భావించింది. ఇళ్ల నిర్మాణ ఖర్చు అధికం కావడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వం సీనరేజి చార్జీలు మాత్రమే తీసుకొని కాంట్రా క్టర్లకు ఇసుకను ఉచితంగా ఇవ్వడానికి నిర్ణయించింది. ఇప్పుడు ఈ నిర్ణయం అక్రమ ఇసుక వ్యాపారులకు వరంగా మారింది.

● పేరు గ్రామాలకు.. వెళ్లేది హైదరాబాద్‌కు..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మిడ్ మానేరు ముంపులో ఉన్న ఇసుకను డబుల్ బెడ్‌రూంల ఇళ్లకు కేటాయించాలని నిర్ణయించి కరీంనగర్ జిల్లాతోపాటు రంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాలకు కూడా ఇక్క డ నుంచే ఇసుకను అందిస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు సిరిసిల్ల కలెక్టర్‌కు తమకెంత ఇసుక కావాలో ఇండెంట్ ఇస్తూ లేఖ రాస్తున్నారు. ఆ మేరకు ఆయా జిల్లాల డబుల్ బెడ్‌రూంల ఇళ్లకు ఎంత ఇసుక ఇవ్వాలో కేటాయింపులు చేస్తున్నారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, వీఆర్వోలు క్వారీల వద్ద ఉండి లారీల నంబర్లతో సహా జారీ చేసిన కూపన్లను చూసి లారీలను బయటకు పంపించాల్సి ఉంటుంది. ఆయా లారీల్లో నిర్ణీత ప్రమా ణంలోనే ఇసుక రవాణా అవుతున్నదా, అక్రమంగా ఎక్కువ తరలిస్తున్నారా, అదేమైనా పక్కదారి పడుతున్న దా అన్న అంశాలను మైనింగ్ శాఖ అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. ఇసుక అక్రమరవాణాదారులు మైనింగ్, రెవెన్యూ అధికారులకు మామూళ్లు ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం పలానా గ్రామానికి ఇసుక తీసుకవెళ్తున్నామంటూ సూచించే ఫ్లెక్సీలను లారీల ముందు కట్టి దర్జాగా ఇసుకను హైదరాబా ద్‌కు తరలిస్తున్నారు. మిడ్ మానేరు పరిధిలోని కొదురుపాక, చీర్లవంచ, చింతల్‌ఠాణా, తాడూరు క్వారీల నుంచి డబుల్ బెడ్‌రూంల ఇళ్ల పేరిట ఇసుక అక్రమంగా తరలిపోతున్నది. తహసీల్దార్లు ఇచ్చిన కూపన్‌పై పలు మార్లు ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. చివరి ట్రిప్‌లో మాత్రం తీసుకవెళ్లే ఇసుకను నిర్ణీత గ్రామానికి రవాణా చేస్తున్నారు.



అధికారులు పట్టుకున్న ఇసుక లారీ

● రెండు వేల పెట్టుబడి.. 10 వేలకు విక్రయం

10 టన్నుల కెపాసిటీ ఉన్న లారీలో 6 క్యూబిక్ మీటర్లు, 17 టన్నుల లారీలో 10 క్యూబిక్ మీటర్లు, 10 టైర్ల పెద్ద లారీలో 10.5 క్యూబిక్ మీటర్లు, 12 టైర్ల లారీలో 13 క్యూబిక్ మీటర్ల ఇసుకను రవాణా చేయాల్సి ఉంటుంది. ఒక్కో క్యూబిక్ మీటర్‌కు సీనరేజి చార్జీల కింద 50 రూపాయలు మాత్రమే చెల్లిస్తారు. 6 క్యూబిక్ మీటర్లు తీసుకవెళ్లే లారీకి 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తారు. హైదరాబాద్‌కు వెళ్లడానికి అదనంగా డీజిల్ కోసం 1500 రూపాయల మేరకు ఖర్చవుతుంది. 2 వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఇదే ఇసుకను హైదరాబాద్‌లో 10 వేల రూపాయలకు విక్రయిస్తున్నారు. రోజూ వందలాది లారీలు ఇలా అక్రమ రవాణా చేస్తున్నాయి.

● ప్రభుత్వ పనులకు కేటాయించినదీ.. పక్కదారే..

రంగారెడ్డి, సిద్దిపేట, తదితర జిల్లాలకు డబుల్ బెడ్ రూంల ఇళ్ల కోసం ఇసుకను రవాణా చేస్తున్న నాలుగు లారీలను రవాణాశాఖ అధికారులు పట్టుకున్నారు. ఓవర్‌లోడ్‌తో వెళ్తుంటే వాటిని సీజ్ చేశామని అధికారులు చెబుతున్నా ఓవర్‌లోడ్‌తోపాటు అక్రమ రవాణాకు కూడా పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. డబుల్ బెడ్‌రూంల ఇళ్ల పథకం ఇసుక వ్యవహారం ఇలా ఉండగా ఇతర ప్రభుత్వ పనులకు కాంట్రాక్టర్లకు ఇస్తున్న ఇసుక కూడా అక్రమ మార్గం పడుతున్నది. సీసీ రోడ్లు, భవనాలు, కల్వర్టులు, ఇతర సిమెంట్ పనులకు అవసరమైన ఇసుకను కాంట్రాక్టర్లకు ప్రభుత్వ క్వారీల నుంచి 550 రూపాయలకు క్యూబిక్ మీటర్ చొప్పున తీసుకునే వీలు కల్గిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్లు వారి పనికి అవసరమైన ఇసుక మొత్తానికి క్యూబిక్ మీటర్‌కు 550 రూపాయల చొప్పున చలానా చెల్లించి సంబంధిత తహల్దార్లకు వాటికి అందజేస్తే వారికి ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను కేటాయించాలో కూపన్ జారీ చేస్తారు. దాన్ని తీసుకొని ప్రభుత్వ క్వారీకి వెళ్లి కాంట్రాక్టర్లు ఇసుకను పొందాల్సి ఉంటుంది. ఈ ఇసుక కూడా హైదరాబాద్ తదితర పట్టణాలకు తరలివెళ్తున్నట్లు సమాచారం.

రెవెన్యూ, మైనింగ్ అధికారులు తహసీల్దార్ ఇచ్చిన కూపన్లపై వాటిని వినియోగించుకున్నట్లు సంతకాలు చేయకపోవడంతో పలుమార్లు అదే కూపన్‌ను చూపించి ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సర్కార్‌కు చెల్లించిన డబ్బుకు రెండింతలు ఆర్జిస్తూ అధికారులకు వేలాది రూపాయల్లో మామూళ్లు ముట్టజెప్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సర్కార్ పనుల కోసం కేటాయిస్తున్న ఇసుక కూడా పక్కదారి పడుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు ఉంటూ ఇసుక మాఫియాతో పాటు వీరు కూడా జేబులు నింపుకుంటున్నారు.

కేసీఆర్...వైఖరి మార్చుకోవాలి..

● ఈ నెల 21న జంతర్‌మంతర్ వద్ద ధర్నా
● అక్టోబర్‌లో రాష్ట్రంలో బస్సుయాత్రలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

టవర్‌సర్కిల్: ప్రజాసంఘాలు..ప్రతిపక్షాలపై పోలీసులచే అంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని... చట్టపరిధిలో పరిపాలన చేయాలని.. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ తన వైఖరిని మార్చుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తెలిపారు. శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ రాజకీ య అస్థిరతకు గురువుతున్నదని... కేసీఆర్‌కు ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు అంటేనే అలర్జీగా మారిందని విమర్శించారు. నేరేళ్ల ఘటనలో మంత్రి కేటీఆర్ భాదితులను పరామర్శించడానికి నెలరోజులు పట్టిందని, ఇది దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉందన్నారు. ఈ ఘటనలో ఎస్పిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. ఎస్ఆర్ఎస్‌పీ పునర్జీవ సభ పేరుతో కోట్లు ప్రచారానికి ఖర్చు చేశారన్నారు. ప్రభుత్వ పనితీరు ప్రచారం ఎక్కువ పనితీరు తక్కువగా మారిందన్నారు. కమ్యూనిస్తులను కేసీఆర్ విమర్శించడం తగదని, కమ్యూనిస్టులు ప్రపంచానికే వెలుగులాంటివరన్నారు. కామారెడ్డిలో సభను టీఆర్ఎస్ కార్యకర్తలు ధ్వంసం, ప్రజాసంఘాల నేతలపై దాడులు, బస్వాపూర్ టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంను పోలీసులు అరెస్ట్ చేయడం లాంటి సంఘటనలు హింసను తలపిస్తున్నాయన్నారు. జీఎస్టీపై పోరుకు సీపీఐ ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తునదన్నారు. జీఎస్టీని మొదలు మెచ్చుకున్నా కేసీఆర్ తదుపరి తగ్గించాలని మాట్లాడటంపై ఏదో రహస్యం దాగి ఉందన్నారు. హైదరాబాద్‌లో ధర్నాచౌక్‌ను తరలించం అనడాన్ని నిరసిస్తూ ఈ నెల 21న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధి-సమాజిక అంశాలపై అక్టోబర్ 5 నుంచి డిసెంబర్ 5వరకు రాష్ట్రంలో బస్సుయాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నాయకులు పి రాజు, టిసమ్మయ్య, కేదారి, అశోక్, బుచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోర్టర్ గూడ్స్ వాహనం ఆవిష్కరణ

సుభాష్‌నగర్: పియజియో కంపెనీకి చెందిన పోర్టర్ 700 గూడ్స్ వ్యాన్‌ను శుక్రవారం సంస్థ ఏరియా రీజనల్ మేనేజర్ బిజు సుకుమారన్ మాజీ ఎమ్మెల్యే శికారి విశ్వనాథంతో కలిసి ఆవిష్కరించారు. నగరంలోని గరుడ గ్రక్స్ షోరూంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజు సుకుమారన్ మాట్లాడుతూ పోర్టర్ గూడ్స్ వాహనం లీటర్‌కు 26 కిలోమీటర్ల మైలేజి ఇస్తుందని తెలిపారు. 652 సీసీ ఇంజన్, 14.75 హెచ్‌పి పవన్, టార్క్ 40 ఎన్ఎం, 700 కిలోల బరువును మోసుకెళ్లగల సామర్థ్యం ఉందని తెలిపారు. అత్యధిక గ్రేడబిలిటి పెద్దకార్కోడెక్‌సైజ్ ఉంటుందన్నారు. 5 స్పీడ్ ఫ్లోర్ మౌంటెండ్ సింక్రోమెష్ గేర్ బాక్స్, సమర్ధవంతమైన స్నోర్కెల్ సిస్టం, ఫ్రంట్ డిస్క్ బ్రేక్, తక్కువ టర్నింగ్ రేడియస్(3.7 మీటర్లు) టైర్లు అమర్చబడ్డాయని తెలిపారు. షోరూంలో స్పాట్ ఎక్ఛేంజ్, స్పాట్ ఫైనాన్స్, స్పాట్ డెలివరీ సౌకర్యం కలదని తెలిపారు. అనంతరం షోరూం నిర్వాహకుడు, మాజీ ఎమ్మెల్యే శికారి విశ్వనాథం మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇలాంటి వాహనాలను కొనుగోలు చేసి ఉపాధి పొందవచ్చన్నారు. గత 20 సంవత్సరాలుగా షోరూం నిర్వహిస్తూ సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శికారి రాజారాంనాథ్, ఏరియా మేనేజర్ గురు, అసిస్టెంట్ మేనేజర్ కార్తీక్ తోపాటు సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



పోర్టర్ వాహనాన్ని ఆవిష్కరిస్తున్న రీజనల్ మేనేజర్ బిజు సుకుమారన్

ప్రైవేట్ చేతికి 'చెత్త' సేకరణ



కరీంనగర్ టౌన్: 'స్వచ్ఛ కరీంనగర్'లో భాగంగా చెత్త సేకరణను ప్రైవేట్ పరం చేసేందుకు నగరపాలక సంస్థ పావులు కదుపుతోంది. గ్రేటర్ హైదరాబాద్ తరహాలో కరీంనగర్‌లో కూడా స్వచ్ఛ ఆటోలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఓనర్ కమ్ డ్రైవర్ పథకం కింద ఆటోలకు సబ్సిడీ రుణాలను ఇప్పించి, ఐదేళ్ల వరకు ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ చేయాలని ఒప్పందం కుదుర్చుకొని వారి ద్వారానే చెత్తను సేకరించే ఆలోచన చేస్తోంది. అయితే ప్రస్తుతం పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న ఔత్సాహికకార్మికులకే ఓనర్ కమ్ డ్రైవర్ కింద ఆటోలు మంజూరు చేస్తే వారికి ఉన్న అవగాహనతో సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ఇందు కోసం రెండురోజులుగా ప్రత్యేక సమావేశాలను నిర్వహించి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో కార్మికులు ఆలోచనలో పడ్డారు. అయితే ఈ పథకం కింద ఆటోలుతీసుకున్న కార్మికులకు ప్రస్తుతం మాదిరిగా వేతనాలు ఇవ్వకుండా యూజర్ చార్జీలను వసూలు చేసుకోవలసి ఉంటుంది. ఒక్కో ఆటో కార్మికుడికి 50 నుంచి 100 ఇళ్లను కేటాయించి ఆయా ఇళ్లకు వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, డంపింగ్ యార్డుకు చేర్చాల్సి ఉంటుంది. ఇలా ఒక్కో కార్మికుడికి 100 ఇళ్లను కేటాయించి ఒక్కో ఇంటి నుంచి నెలకు 60 రూపాయల చొప్పున యూజర్ చార్జీలుగా వసూలు చేసుకునేందుకు అనుమతి ఇస్తారు. కాగా, యూజర్ చార్జీలను ఒక్కో ఇంటి నుంచి నెలకు 60 వరకు వసూలు చేయాలా లేక ఎంత అనే దానిపై ఇంకా బల్దియా అధికారులు నిర్ణయం తీసుకోలేదు. ఇలా కార్మికులు ఇంటి యజమానుల నుంచి యూజర్ చార్జీలను తీసుకుంటే బల్దియాపై ఆర్థిక భారం తగ్గుతుంది. అయితే ప్రజలపై యూజర్ చార్జీల భారం తాజాగా పడనుంది. ఇలా నగరంలోని 50 డివిజన్లలో ఒకేసారి చెత్త సేకరణ ప్రైవేట్ పరంచేయకుండా ప్రయోగాత్మకంగా యూజర్ చార్జీలు చెల్లిం చే స్థోమత కలిగిన ప్రాంతాలను ఎంపిక చేసి ఆయా ప్రాంతాల్లోనే అమలుచేసేందుకు ప్రణాళిక రచించారు. 23.85 చదరపు కిలీమీటర్ల విస్తీర్ణంలోని కరీంనగర్‌లో 65వేల గృహాలు, దాదాపు 4 లక్షల జనాభా ఉంది. నగరంలో రోజుకు 200 నుంచి 220 మిలియన్ టన్నుల చెత్త వెలువడుతుండగా నగరపాలక సంస్థ 185 టన్నుల చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు చేర్చుతున్నది. ఒక సానిటరీ సూపర్‌వైజర్, 10 మంది ప్రైవేట్ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, 37 మంది జవాన్లు, 847 మంది కార్మికులు పారిశుధ్య నిర్వహణ విభాగంలో పనిచేస్తున్నారు. 150 ట్రైసైకిళ్లు, 6 ఆటోలు, 33 ట్రాక్టర్లు, 68 డంపర్ బిన్స్, 3 డంపర్ ప్లేస్‌మెంట్స్ ద్వారా చెత్త చెదారాన్ని తొలగిస్తున్నారు. పారిశుధ్య నిర్వహణకు ఏటా కోట్ల రూపాయల్లో నగరపాలక సంస్థ వెచ్చిస్తున్నది. అయితే తడి, పొడి చెత్తను ఇళ్ల వద్దనే వేరు చేసి సేకరించి ఆ చెత్త నుంచి విద్యుత్, వర్మీకాంపోస్టు తయారు చేసి అదనపు ఆదాయం సమకూర్చుకోవడం తోపాటు చెత్తసేకరణను ప్రైవేట్ పరం చేసి కార్మికుల వేతనాలు, నిర్వహణ ఖర్చులను తగ్గించుకునే విధంగా సంస్కరణలకు అడుగులువేస్తున్నారు.

జీహెచ్ఎంసీ తరహాలో..

జీహెచ్ఎంసీ లో స్వచ్ఛ ఆటోలతో చెత్తసేకరణ చేపడుతున్నందున ఇక్కడ కూడా అదే తరహాలో చేపట్టి స్వచ్ఛ కరీంనగర్‌గా తీర్చిదిద్దడంతోపాటు ప్రజలకు తడి, పొడిచెత్తపై అవగాహన కల్పించడం, బల్దియాపై భారం తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా అన్ని మున్సిపాలిటీల్లో ఇలాంటి సంస్కరణలుచేపట్టాలని సూచిస్తుండటంతో కమిషనర్ కె. శశాంక, మేయర్‌సర్దార్ రవీందర్‌సింగ్‌లు స్వచ్ఛ ఆటోలను అందించి చెత్తసేకరణ ప్రైవేట్ పరంచేసే చర్యలపై దృష్టిసారిస్తున్నారు. పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు ఓనర్ కమ్ డ్రైవర్ ఆటోలను తీసుకునేందుకు ముందుకు వస్తే త్వరలోనే ఈ పథకం కరీంనగర్‌లో అమలులోకి రానుంది. అలాకానీ పక్షంలో నోటిఫికేషన్ జారీ చేసి ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారిలో అర్హులైన వారికి ఆటోలు మంజూరు చేయించి పనులు చేపట్టాలని ఆలోచిస్తున్నారు. అయితే యూజర్ చార్జీలపై ప్రజలు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు



నిందితుడి అరెస్టు చూపుతున్న డీఎస్పీ చంద్రశేఖర్

చందుర్తి : భార్యపై పెంచుకున్న అనుమానం పచ్చని సంసారంలో చిచ్చు రేపింది. భార్యను చిత్రహింసలకు గురిచేసిన కేసులో 45 రోజుల జైలు శిక్ష అనుభవించినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. చివరకు భార్యను ఈనెల 5న అంతమొందించాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు దుర్శెటి శ్రీనివాస చారిని వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో శనివారం అరెస్టు చూపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసచారికి మానకొండూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన స్వరూప(40) తో 1990లో వివాహం జరిగింది. వీరికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాడు. వివాహం జరిగిన కన్నేళ్ల పాటు బాగానే ఉన్న శ్రీనివాసచారి రానురాను భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్నాడు. తరచూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. స్వరూప చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తోంది. ఐదు నెలల క్రితం స్వరూపను తీవ్రంగా కొట్టి వేధింపులకు గురి చేశాడు భర్త. దీనిపై అప్పట్లో స్వరూప భర్తపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అతడిపై కేసు నమోదు చేశారు. 45రోజుల పాటు జైలు జీవితం కూడా గడిపాడు. అనంతరం తిరిగి వచ్చిన శ్రీనివాసచారి భార్య దగ్గరకు వెళ్లి ఇక నుంచి బాగానే ఉంటానని, సరిగ్గా చూసుకుంటానని నమ్మబలికాడు. దీంతో భర్తను గుడ్డిగా నమ్మిన స్వరూప భర్తతో ఉండేందుకు ఒప్పుకుంది. అప్పటి నుంచి మళ్లీ జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. తనను జైలుకు పంపిస్తావా అంటూ స్వరూపపై కక్ష పెంచుకున్నాడు. అదే కోపంతో ఈనెల 5న అర్ధరాత్రి స్వరూపపై బీరు సీసాతో స్వరూప తలపై దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా స్వరూప శరీరంలోని పలు చోట్ల చితక బాది హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయాన్నే గ్రామస్థులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి అన్న ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడి కోసం గాలింపులు చేపట్టగా శనివారం ఉదయం చందుర్తి బస్టాండ్‌లో నిఘా వేసిన పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిస్టరీని ఛేదించిన కానిస్టేబుళ్లు దేవరాజు, రమేశ్, రాజయ్య, తిరుపతిలకు నగదు బహుమతిని అందజేసి అభినందించారు. సమావేశంలో చందుర్తి సీఐ విజయ్‌కుమార్, ఎస్‌ఐ సోన పాల్గొన్నారు.

గొంతు నులిమి వృద్ధుడి హత్య

మేడిపల్లి : నాయనమ్మను తరుచూ దుర్భాషలాడుతున్నాడని వృద్ధుడిని గొంతు నులిమి హత్య చేశాడు యువకుడు. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన కొంక పెద్దనర్సయ్య (65), కొంకల స్మమ్మ (70)ఇద్దరు వృద్ధులు పక్క పక్క ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. వీరు తమ ఇళ్లల్లో ఒంటరిగా నివాసం ఉంటారు. పెద్దనర్సయ్య రోజు సాయంత్రం మద్యం తాగి వచ్చి లస్మమ్మను తరుచూ తిడుతూ దుర్భాషలాడేవాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి లోనైన లస్మమ్మ శుక్రవారం రాత్రి తమ మనుమడైన కొంక శేఖర్(20)తో విషయం చెప్పింది. వెంటనే శేఖర్ వచ్చి పెద్ద నర్సయ్యతో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో శేఖర్ పెద్ద నర్సయ్యపై దాడి చేసి గొంతు నులుమడంతో నర్సయ్య మృతి చెందాడు. విషయం తెలియడంతో సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సీఐ సురేందర్, మేడిపల్లి ఏఎస్సై జమీల్ అహ్మద్ వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడి కూతురు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతుడు కొంక పెద్ద రాజయ్య

విద్యుదాఘాతంతో రైతు మృతి

ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అల్లం వెంకటేష్(25) అనే యువరైతు శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని మానేరు పరివాహక ప్రాంతంలో వెంకటేష్ వ్యవసాయ భూమి ఉంది. మానేరు నుంచి వ్యవసాయ భూమికి నీటిని అందించేందుకు వెంకటేష్ విద్యుత్ మోటర్‌ను ఏర్పాటు చేశాడు. మోటర్ నుంచి విద్యుత్ స్తంభం వరకు విద్యుత్ వైరు అమర్చుతుండగా వైరు మధ్యలో తెగిపోయి విద్యుత్ సరఫరా కావడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మౌనిక, కొడుకు ఉన్నారు. ఎస్‌ఐ చుంచు రమేష్ సంఘటన స్థలం చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకుని వృద్ధుడి మృతి

ముత్తారం: మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని లింగయ్య(90) అనే వృద్ధుడు శనివారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లింగయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రులు తిరిగినా ఫలితం లేకపోయింది. దీంతో లింగయ్య మనస్థాపానికి గురై శనివారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కూతురు కట్ల కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రమేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో యువకుడు..

పెద్దపల్లిటౌన్: అనారోగ్యంతో యువకుడి మృతిచెందిన ఘటన శనివారం మండలంలోని రాఘవాపూర్‌లో చోటు చేసుకుంది. దూలం సన్నీ (18) కొద్ది రోజులగా గొంతు వద్దపెద్ద కంతులు ఏర్పడ్డాయి. అయితే ఎన్ని సార్లు ఆస్పత్రిలో చూపించిన నయం కాకపోవడంతో తీవ్రమనస్థాపానికి గురైన సన్నీ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా స్థానికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఎస్సై విజయేందర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

గంగాధర : గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న మహ్మద్ షెబ్బీర్ (45) అనే యువకుడి మృతదేహాన్ని శనివారం గుర్తించారు. మద్యానికి బానిసగా మారిగా షెబ్బీర్ భార్య ఏడాదిన్నర క్రితం మరణించింది. అతిగా మద్య తాగి ఆరు మాసాల క్రితం కత్తితో గొంతు కోసుకోనుగా ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. అప్పటి నుంచి ఇంట్లో ఒంటరిగా ఉంటూ షెబ్బీర్ అతిగా మద్య సేవించడంతో ఆదరించే వారు లేకుండా పోయారు. అయితే షెబ్బీర్ తన ఇంట్లో శనివారం మృతి చెంది ఉండటాన్ని గ్రామస్తులు గుర్తించారు. అతిగా మద్యం తాగి మృతి చెందాడా లేక ఏమైనా అఘాయిత్యం చేసుకున్నాడా అనే విషయం తెలియరావడం లేదు. షెబ్బీర్ మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండడం పలు అనుమానాలకు తావిస్తుండగా, నాలుగు రోజుల క్రితం షెబ్బీర్ మరణించితే అతని ఇంటి పక్కనే ఉండే తోటి సోదరులు, బంధువులు గ్రహించకపోవడం పట్లనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మృతుడికి కుమారుడు, కూతురు అతని బంధువుల వద్ద ఉంటున్నట్టు గ్రామస్తులు తెలిపారు. మృతుడి సోదరుడు అంకూస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై స్వరూప్ రాజ్ వివరించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

ఆరుగురి అరెస్టు


నిందితులతో ఎస్‌ఐ రమేష్‌బాబు

కోల్‌సిటీ: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్‌లో పేకాట స్థావరంపై వన్‌టౌన్ ఎస్‌ఐ రమేష్‌బాబు, ఏఎస్‌ఐ శారద దాడి చేసి ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.13,680, 5సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న బాపూజీనగర్‌కు చెందిన కలగూరి నాగరాజు, అయోధ్యనగర్‌కు చెందిన ముల్కల విశ్వజ్ఞాన చారి, మార్కండేయకాలనీకి చెందిన మాదరబోయిన రాజమల్లు, బాపూజీనగర్‌కు చెందిన వంగ సతీష్, అన్నపూర్ణ కాలనీకి చెందిన అక్కపాక రమేష్, ఉప్పల ప్రశాంత్‌పై గేమింగ్ యాక్ట్‌ను నమోదు చేసినట్టు ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు.

గంజాయి పట్టివేత

సుల్తానాబాద్: మండలంలోని సుగ్లాంపల్లి వద్ద పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. పరిశ్రమలకు నిలయమైన సుగ్లాంపల్లి ప్రాంతంలో రాజస్తాన్‌కు చెందిన పలువురు ఇటీవల గంజాయి విక్రయాలు సరఫరా చేస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు శనివారం పక్కా సమాచారంతో గంజాయిని పట్టుకున్నారు. రాజస్తాన్‌కు చెందిన సర్వాన్‌రాము, రాజారాం చౌదరి, పంచిలాల్‌మొండె అనే వ్యక్తులు ఈ గంజాయిని సుగ్లాంపల్లిలో పలువురికి సరఫరా చేస్తున్నారు. గంజాయి నిల్వలతో సుగ్లాంపల్లి బస్టాండ్ వద్ద వారు ఉండగా పోలీసులను చూసి అనుమానస్పందగా వ్యవహరిస్తుండటంతో వారిని అదుపులోకి తీసుకుని సంచులు సోదా చేశారు. అందులో గంజాయి నిల్వలు వెలుగు చూశాయి. ఈ మేరకు ముగ్గురిని అదుపులోకి తీసుకుని, గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజు తెలిపారు.

లారీ క్యాబిన్ పై నుంచి పడి డ్రైవర్ మృతి

కోల్‌సిటీ: గోదావరిఖని విఠల్‌నగర్ వద్ద ఉన్న గ్లోబర్ కోల్ వాషరీస్‌లో శనివారం తెల్లవారుజామున లారీ క్యాబిన్ మీద నుంచి పడి డ్రైవర్ కూన రమేష్ (27) మృతి చెందాడు. ఓసీపీ-3 ప్రాజెక్టు నుంచి గ్లోబల్ కోల్ వాషరీస్‌కు బొగ్గును తీసుకువస్తున్న లారీ(ఏపీ01వై 3864) డ్రైవర్ బొగ్గు అన్ లోడ్ కోసం కోల్‌వాషరీస్‌కు లారీని తీసుకువచ్చాడు. అన్‌లోడింగ్ కోసం చాలా లారీలు ఉండడంతో పడుకోవడానికి లారీ డ్రైవర్ రమేష్ క్యాబిన్‌పైన పడుకున్నాడు. అంతలోనే వర్షం పడుతుండడంతో నిద్రమత్తులో క్యాబిన్ నుంచి దిగుతుండగా కాలుజారి అదుపు తప్పి కింద పడడంతో రమేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడే ఉన్న తోటి డ్రైవర్లు గమనించి డ్రైవర్ రమేష్‌ను హుటాహుటిన 108 ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రమేష్‌కు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. మృతదేహం వద్ద భార్య ప్రత్యూష రోదిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది. రమేష్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని టుటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదంలో మృతి చెందిన రమేష్

హుజూరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు

● పలువురి వ్యాపారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు


ఆయిల్ మిల్లులో శాంపిల్స్ సేకరిస్తున్న అధికారులు

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ఇన్‌స్పెక్టర్లు మెరుపు దాడులు నిర్వహించారు. పట్టణంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో పలు హోటళ్లు, కిరాణం షాపులు, ఏజెన్సీలు, దాబాలపై దాడులు నిర్వహించారు. మొదట మండల పరిధిలోని దమ్మక్కపేట గ్రామ శివారులో వరలక్ష్మి ఇండస్ట్రీస్‌పై దాడులు నిర్వహించి సుమారు రూ.1.5లక్షల విలువ గల 2100 లీటర్ల నకిలీ వంట నూనెను గుర్తించి శాంపిల్స్ సేకరించారు. అనంతరం ఆయిల్‌ను పారబోశారు. పట్టణంలోని కాకతీయ కాలనీల్లో గల కృష్ణ ఏజెన్సీపై దాడి చేసి 60కిలోల టీ పొడి, పొగాకు సంబంధించిన ఉత్పత్తులను గుర్తించారు. ఏజెన్సీ నిర్వాహకుడు బొల్లి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే కరీంనగర్ రోడ్‌లో గల రాఘవేంద్ర ఉడిపి హోటల్‌పై దాడి చేసి 60కిలోల నకిలీ టీ పొడిని గుర్తించి శాంపిల్స్ సేకరించారు. హోటల్ నిర్వాహకుడు రాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు పట్టణంలోని హైస్కూల్ మైదానం సమీపంలోని ఓ కిరాణంకు చేరుకొని నిషేధిత పొగాకు ఉత్పత్తులను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని తెలిపారు. కరీంనగర్ రోడ్‌లో గల బృందావన్ దాబాపై దాడి చేయగా కల్తీన చికెన్‌ను వాడుతున్నట్లు ఫుడ్ఇన్‌స్పెక్టర్ గుర్తించి అప్పటికప్పుడు దాబాను సీజ్ చేశారు. జమ్మికుంట రోడ్‌లో నిలక్ష్మి ఇండస్ట్రీస్‌లో తినుబండారాలు తయారు చేసే కేంద్రంలో నూనెను, వాటికి వాడే రంగులను పరిశీలించి కల్తీదిగా గుర్తించారు. వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల గ్రీన్‌బావర్చి బిర్యానీ సెంటర్లో చికెన్ బిర్యానీని ఫుడ్ఇన్‌స్పెక్టర్ పరిశీలించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా కల్తీ, నకిలీ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే 100కు కాల్ చేసి సమాచారం అందిస్తే తక్షణమే స్పందిస్తామన్నారు.

సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్‌ఐలు ఎర్రల కిరణ్, నాగరాజు, సంతోష్, ఫుడ్ఇన్‌స్పెక్టర్ అమృతశ్రీ, సిబ్బంది తదితరులున్నారు.

కేటీఆర్ కనుసన్నల్లో నేరెళ్ల ఘటన విచారణ

● సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : కేటీఆర్ కనుసన్నల్లోనే నేరెళ్ల ఘటనపై విచారణ సాగుతోందని, ఆయన పరామర్శకు వెళ్లి వచ్చాకే సీసీఎస్ ఎస్సైపై వేటువేశారని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక మాఫియా అని మాట్లాడవద్దంటూ కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందని, ఒకే నంబర్‌లో ఆరు లారీలు ఓవర్ లోడ్‌తో ఎన్నో ఏళ్లుగా తిరగడాన్ని ఏమంటారో చెప్పాలన్నారు. ఇసుక కాంట్రాక్టర్లు ఎవరో చెప్పాలని కేసీఆర్ కుటుంబసభ్యుల భాగస్వామ్యం ఉందో, లేదో చెప్పాలన్నారు. ఇప్పుడు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు దాడులు చేస్తున్నారంటే, ఇన్నాళ్లు ఎందుకు పట్టించు కోలేదో ప్ర భుత్వమే స్పష్టం చేయాలన్నారు. నేరెళ్లలో గాయపడిన దళితులను పరామర్శించేందుకు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పర్యటనకు వస్తే ప్ర భుత్వం అడ్డుకోవడంతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెను అవమానపరిచే విధంగా మాట్లాడటం పూర్తిగా ఆయన రాచరిక పోకడలను తలపిస్తోందన్నారు. దళితులు అంటే కేసీఆర్‌కు చులకనభావం ఉందని, అందుకే ఆయన హేళన చేసే విధంగా మాట్లాడుతున్నారని దీనిపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు లేఖ రాస్తానని పేర్కొన్నారు. నేరెళ్లలో ఘటనలో సీసీఎస్ ఎస్సై రవీందర్‌పై వేటువేశారని, ఆయన ఏ పోలీస్ స్టేషన్‌కు ఇన్‌ఛార్జి కాదని, జిల్లెల్ల గ్రామం తంగెళ్లపల్లి పీఎస్ పరిధిలోకి వస్తుందన్నారు. సీసీఎస్ క్రైమ్ కంట్రోల్ ఎస్పీ ఆధ్వర్యంలో పనిచేస్తుందని, అక్కడికి రవీందర్ వెళ్లాలంటే ఎస్పీ మానిటరింగ్ చేస్తేనే అది జరిగిందన్నారు. సామాజిక తెలంగాణ ఉద్యమంలో భాగంగా కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టించ చడంసరికాదన్నారు. అంబేద్కర్ మార్గదర్శకాలు దేశ వ్యాప్తంగా అమలు జరుగుతుంటే. రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొసాగుతుందన్నారు.

ఈసమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొలుగూరి దామోదర్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్, రియాజ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

సిరిసిల్లలో
టెక్స్‌టైల్ హబ్ స్థాపించాలి

- సిరిసిల్ల ప్రజలకు 16న చీకటి దినం
- డీసీసీ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్షలు
- డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

కరీంనగర్‌అర్బన్/సిరిసిల్ల: సీఎం కేసీఆర్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్‌లు గతంలో అనేక మార్లు ప్రకటించినట్లు సిరిసిల్లలో టెక్స్‌టైల్ హబ్ స్థాపించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 40 శాతం పారిశ్రామికులు, మరమగ్గాల వారు, చేనేత పారిశ్రామిక ఉనికి కలిగిన సిరిసిల్ల ప్రాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత, దాదాపు నూటికి 70 నుంచి 80శాతం వరకు మొత్తం తెలంగాణ ప్రాంతంలో సిరిసిల్లలోనే కేంద్రీకృతమై ఉందని అన్నారు. ఇక్కడ టెక్స్‌టైల్ హబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సిరిసిల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేయకుండా వరంగల్‌లో ఈనెల16న సీఎంమెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నందున, 16 సిరిసిల్ల ప్రజలు చీకటి దినంగా భావించాలని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోనట్లయితే తదుపరి కార్యచరణ రూపొందిస్తామని చెప్పారు. జిల్లా కాంగ్రెస్‌పక్షాన 16న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సామూహిక నిరసన దీక్ష చేపట్టడానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పక్షాన పిలుపునిచ్చారు.ప్రభుత్వం స్పందించి చేనేత రంగాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం

- ఉద్యమకారులను అణచివేస్తున్న ప్రభుత్వం
- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం


సమావేశంలో మాట్లాడుతున్న గజ్జెల కాంతం

సుభాష్‌నగర్: కేసీఆర్ కుటుంబంలోని నలుగురికి కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నారని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం ఆరోపించారు. శనివారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలపై ఓ వైపు దాడులు చేస్తూ ఉద్యమకారులను అరెస్టు చేస్తూ మరోవైపు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని దళితులు అణగారిన వర్గాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.పోచంపాడ్ ప్రాజెక్టుకు రంగుపూసి సభలు నిర్వహించి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. పోచంపాడ్ నాటి ప్రధాని నెహ్రూ ప్రారంభించారని ఆనాటి నుంచి ఈ రోజు వరకు ఆ ప్రాజెక్టు నుంచి 5 లక్షల ఎకరాలకు నీళ్లు అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శాసన సభపక్ష ఉపనేత జీవన్‌రెడ్డి సూచించినట్లుగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తారని ప్రజలు ఓటు వేసినట్లు తెలిపారు. కానీ ఆపరిస్థితి కనిపించక నిరుద్యోగ యువత రోడ్లపై అడుక్కునే పరిస్థితి ఉందన్నారు. నేరెళ్ళ ఘటన మర్చిపోవడానికే పోచంపాడ్‌లో బహిరంగ సభను నిర్వహించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, ఉద్యోగులు, యువత, ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. రాజకీయ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోదండరాం యాత్రకు అనుమతి ఇచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్రూంలు ఏవని ప్రశ్నించారు. సామాజిక తెలంగాణ కోసం మరో పోరాటానికి సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 16న హైదరాబాద్‌లో ప్రజా సంఘాల జేఏసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి సామాజిక వర్గాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక లారీల ప్రమాదంలో 48 మంది చనిపోయిన విషయం అకారణంగా 8 మంది అరెస్టు, మంథని మధు మరణం, ధర్మారం దళితదంపతుల పట్ల పోలీసుల తీరు వంటి అంశాలను చర్చిస్తామని తెలిపారు. అనంతరం భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి మహేశ్, ఉపాధ్యక్షుడు కుక్క మల్లయ్య, జీడీ రమేశ్, సంజీవ్, రాకేష్, రుద్రభట్ల తిలక్‌రాజ్, పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలందించాలి

- రెనె హాస్పిటల్ లోగో ఆవిష్కరణలో సీపీ కమలాసన్‌రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ కమలాసన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: సామాన్యులకి అందుబాటులో అసమాన వైద్యం అనేనినాదంతో వైద్య సేవలందించడానికి ముందుకు వచ్చిన రెనె హాస్పిటల్ ఆదిశగా ఉత్తమ ఫలితాలు సాధించాలని, కరీం నగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో నూతన భవనంలో ఆదివారం ప్రారంభించనున్న రెనె హాస్పిటల్ లోగోను ముఖ్య అతిథిగా హాజరైన కమలాసన్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ శశాంకతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్, సేఫ్, హెల్తీ సిటీగా కరీంనగర్ రూపుదిద్దుకోవాలని, దీనికి అందరు తోడ్పాటునందించాలని కోరారు. రెనె అనే పదానికి ఫ్రెంచ్‌లో పునర్జన్మ అనే అర్థం ఉన్నదని ఈ హాస్పిటల్ రోగులకు పునర్జన్మనిచ్చేదిగా వైద్యసేవలందించాలని కమిషనర్ సూచించారు. వైద్య సేవలపై అవగాహన కల్పించడం కోసం రోగుల బంధువులతో కౌన్సెలింగ్ నిర్వహించి దానిని వీడియో రికార్డు చేయడం ద్వారా గొడవలు జరగకుండా చూడవచ్చని సీపీ అన్నారు. సేఫ్ సిటీగా కరీంనగర్‌ను తీర్చిదిద్దడంలో భాగంగా రెనె హాస్పిటల్ ఏరియాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు హాస్పిటల్ యాజమాన్యం సహకరించాలని పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి కోరారు. మున్సిపల్ కమి షనర్ శశాంక మాట్లాడుతూ రెనె హాస్పి టల్ వైద్య సేవలందించడంలో ఇతరులకు స్ఫూర్తిదాయకంగా, మార్గదర్శకంగా ఉండాలన్నారు. స్మార్ట్ సిటీగా కరీంనగర్ రూపు దాల్చడానికి హెల్త్ సిటీ కావాల్సిన అవ సరం కూడా ఉందని అందుకు వైద్యుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. రెనె హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ బంగారి స్వామి వైద్య వృత్తిలో ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటి వరకు తన అనుభవాలను, ఆధునాతన సదుపాయాలతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడానికి గల ఉద్దేశాన్ని, తన లక్ష్యాన్ని వివరించారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరె క్టర్లు డాక్టర్ రజనీ ప్రియదర్శిని, పెద్దపల్లి శివరంజన్, సీఈవో రేగులపాటి మహేశ్‌రావు, డైరెక్టర్ డాక్టర్ రమణాచారి పాల్గొని ప్రసంగించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.


మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


అవయవ దానంతో చీకటి జీవితాల్లో వెలుగునింపాలి

● టీటీసీ మేనేజర్ రాంమోహన్‌రావు

కళ్యాణ్‌నగర్: అవయవదానంతో చీకటి జీవితాలలో వెలుగులు నింపాలని గోదావరిఖని ఫైవింక్లయిన్ టీటీసీ మేనేజర్ రాంమోహన్ పిలుపునిచ్చారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా టీటీసీ ఆవరణలో 22మంది సింగరేణీయులు నేత్ర, అవయవదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో చూపు, అవయవాలు కోల్పోయి ఉన్నారని, మరణాంతరం మన శరీరాలు మట్టిలో కలువకుండా నేత్ర, అవయవదానం చేసి వారి జీవితానికి కొత్త వెలుగులు ప్రసాదించాలని కోరారు. శరీరదానంపై అపోహలు ఉన్న వారికి అవగాహన కల్పించడంలో సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. అవయవదానం చేయడానికి ముందుకు వచ్చిన 22మంది సింగరేణియులకు ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీసీ అధికారులు అశోక్‌రావు, రాంబాబు, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, లింగమూర్తి, శ్రీనివాస్, రాజమౌళి, ప్రభాకర్, కైలాసం పాల్గొన్నారు.

మరణించినా..చిరంజీవిగా...

● అవయవదానంతో ప్రాణదానం ● బాధితులకు అండగా 'జీవన్‌దాన్' ● నేడు జాతీయ అవయవదాన దినోత్సవం



యైటింక్లయిన్‌కాలనీ: మీరు మరణించినా నేత్రదానంతో మీ కళ్లు ఈ లోకాన్ని చూడగలవు. మరణించిన అనంతరం అవయవాలను దానం చేస్తే మరెందరికో జీవితాన్ని ప్రసాదించవచ్చు. అవయవాల కొరతతో ప్రాణాలు విడుస్తున్న వారుండగా మరోవైపు మరణించిన వారి అవయవాలు దేనికి అక్కరకు రాకుండా మట్టిలో కలిసిపోవడమో లేదా చితిలో బూడిదై పోవడమో జరుగుతోంది.

ఏయే అవయవాలు, ఎవరు దానం చేయవచ్చు

● మరణించిన వ్యక్తి అవయవాలను నిర్ణీత సమయంలో సేకరించి అవసరమైన వారికి అమర్చవచ్చు.

● రోడ్డు ప్రమాదాల్లో గాయపడి లేదా అనారోగ్యంతో మరణం తప్పని బ్రెయిన్‌డెడ్ స్థితిలో వారి అవయవాలను దానం చేయవచ్చు.

● ఒక వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలు 18 మందికి ఉపయోగపడతాయి.

● ఒక వ్యక్తి నేత్రాలు ఇద్దరికి, మూత్రపిండాలు ఇద్దరికి, కాలేయం ముగ్గురికి, ఊపిరితిత్తులు, పాంక్రియాస్ గాల్ బ్లాడర్, యురినరీ బ్లాడర్‌లు ఒకరికి అమర్చవచ్చు. గుండె కవాటాలు, నరాలు, బొక్కలు అవసరమైన వారికి అమర్చవచ్చు. గుండె సేకరించిన మూడు గంటల్లోపే అమర్చాలి. జీవించి ఉన్న వ్యక్తుల రక్తం, ఒక కిడ్నీ, కాలేయంలో 1/4 భాగం దానం చేయవచ్చు.

● ప్రమాదం జరిగిపుడు ఘటనా స్థలిలోనే మరణించిన వ్యక్తి కళ్ళు మాత్రమే ఉపయోగపడతాయి.

● ఎయిడ్స్, హెపటైటిస్, క్యాన్సర్ వ్యాధులతో ఉన్నవారు, ఆత్మహత్య చేసుకున్న వారి అవయవాలు పనికిరావు.

● మన దేశంలో అవగాహన తక్కువ

ప్రాశ్చాత్య దేశాలతో పోల్చితే అవయవదానంపై మన దేశంలో అవగాహన చాలా తక్కువ. ప్రతి మూడు నిమిషాలకు ఒకరు చొప్పున ఏదో ఒక అవయవాన్ని కోల్పోతున్నారు. మన రాష్ట్రంలో మొత్తం 3,823 మంది వివిధ అవయవాల కోసం జీవన్‌దాన్ సంస్థలో తమ పేర్లను నమోదు చేసుకోగా 375మంది అవయవాలను మాత్రమే దానం చేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 2,033 మందికి కిడ్నీ అవసరం ఉండగా 633 కిడ్నీలు మాత్రమే సేకరణ జరిగింది. 1,726 మంది కాలేయం కోసం దరఖాస్తు చేయగా 359 కాలేయాల సేకరణ జరిగింది. ఆస్ట్రియా, స్పెయిన్, ఫ్రాన్స్ దేశాలు బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి నుంచి అవయవాలు సేకరించేలా చట్టాలు చేశాయి. సాంప్రదాయాలు, నమ్మకాలతో మన దేశంలో అవయవదానం చేయడానికి ముందుకు వస్తున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ప్రభుత్వాలు కూడా దీనిపై దృష్టి సారించడం లేదు. మోహన్ ఫౌండేషన్ తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో అవయవదానంపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తోంది. జిల్లాకు చెందిన సదాశయ ఫౌండేషన్ ఏడేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా అవయవదానంపై విశేష కృషి చేస్తోంది.






నేత్రలను సేకరిస్తున్న శ్రవణ్‌కుమార్ దంపతులు, బోయినపల్లి వెంకటరామావు చేతుల మీదుగా శ్రవణ్‌కుమార్‌కు సన్మానం (ఫైల్)

● అవయవాలు అవసరమైన వారు నమోదు చేసుకోవచ్చు


అవయవాలు అవసరమైన వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జీవన్‌దాన్' వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకున్న వారికి సీరియల్ నంబర్ల ద్వారా అవయవాలను అందజేసేలా జీవన్‌దాన్ సంస్థ పనిచేస్తోంది. రాష్ట్రంలో నిమ్స్, ఉస్మానియా ప్రభుత్వాసుపత్రులతోపాటు మరో 23 కార్పొరేట్ హాస్పిటల్స్ జీవన్‌దాన్ సంస్థకు అనుసంధానంగా పనిచేస్తున్నాయి. మోహన్ ఫౌండేషన్.ఆర్గ్‌లో సైతం పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌ల ద్వారా మరణానంతరం తమ అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చే వారు కుటుంబ సభ్యుల అనుమతితో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. జీవన్ దాన్ ఫోన్: 040- 23489494, 8885060092, మోహన్ ఫౌండేషన్ హెల్ప్‌లైన్: 18001037100 ఫోన్: 040-66369369, సదాశయ ఫౌండేషన్ ఫోన్: 9948609591(శ్రవణ్‌కుమార్)



● సింగరేణి సహకారం

సింగరేణి కార్మికుడైన శ్రవణ్‌కుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం పూర్తి సహాయసహకారాలను అందిస్తోంది. 2014లో అప్పటి సీఎండీ సుదీర్ఘభట్టాచార్య సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో ప్రచారం చేసేందుకు అధికారికంగా ఉత్వర్వులను విడుదల చేశారు.

సింగరేణి గనులు, కళాశాలలు, పాఠశాలలో 300కుపైగా అవగాహన సదస్సులను నిర్వహించింది. ఫౌండేషన్ ద్వారా 20వేల మంది మరణానంతరం తమ నేత్రాలు, అవయవాలను దానం చేయడానికి అంగీకార పత్రాలను అందజేశారు. బ్రెయిన్‌డెడ్ అయిన 13 మంది కుటంబ సభ్యులను ఒప్పించి వారి అవయవాలను సేకరించడం ద్వారా మరో 13మందికి జీవితాన్ని ప్రసాదించ గల్గింది. ఇవేగాక మరణించిన 110 మంది నుంచి నేత్రాలను సేకరించారు. వైద్యశాస్త్ర పరిశోధనలకు ఉపయోగపడేలా 12 మంది శరీరాలను ఆ యా ప్రాంతాల్లోని మెడికల్ కళాశాలకు అప్పగించారు.



● చిరంజీవులుగా నిలిచిన వారు...

మరణానంతరం అవయవదానం ద్వారా ఇతరులకు జీవితాలను ప్రసాదించి చిరంజీవులుగా నిలిచిన వారున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఆరేళ్ల కాలంలో సదాశయ ఫౌండేషన్ ద్వారా బ్రెయిన్‌డెడ్ అయిన 13మంది నుంచి అవయవాలను సేకరించారు. మరణించినా చిరంజీవులుగా నిలిచిన వారిలో కొందరు....

● మూలసాలకు చెందిన శీలారపు పద్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్‌డెడ్ కాగా వారి కుటంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేశారు.

● కాలనీకి చెందిన ప్రశాంత్‌రెడ్డి అనే విద్యార్థి రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ కాగా అతని అవయవాలను కుటుంబీకులు దానం చేశారు.

● హుస్నాబాద్ తోటపల్లికి చెందిన పోచబోయిన కొంరయ్య అనారోగ్యంతో బ్రెయిన్‌డెడ్ కాగా సదాశయ ఫౌండేషన్ చొరవతో కొంరయ్య కుటుంబీకులు అవయవాలను దానం చేశారు.

● గోదావరిఖనికి చెందిన చిందం కళ్యాణి బ్రెయిన్‌డెడ్ స్థితిలో ఆమె కుటుంబీకులు అవయవదానం చేశారు.

● అవయవదానంపై సింగరేణి కార్మికుడి విస్తృత ప్రచారం

కాలనీ కేంద్రంగా సింగరేణి కార్మికుడు స్థాపించిన సేవాసంస్థ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలతో సమాజ స్థాపనకు విశేష కృషి చేస్తోంది 'సదాశయ ఫౌండేషన్'. కాలనీలో ప్రారంభమైన ఈ సామాజిక సేవాసంస్థ రాష్ట్రస్థాయిలో విస్తృతస్థాయి ప్రచారం చేస్తూ నేత్ర, అవయవ, దేహదానాలపై చైతన్యం తీసుకు వస్తోంది. ఓసీపీ-1లో ఫిట్టర్‌గా పనిచేసే తిరుకోవళ్ళూర్ శ్రవణ్‌కుమార్ 2010 అక్టోబర్2 సంస్థను స్థాపించారు. శ్రవణ్‌కుమార్ తమ్ముడు అశోక్ మరణించాక ఆయన చివరి కోరికగా అశోక్ నేత్రాలను, దేహన్ని దానం చేశారు. తమ్ముడి స్ఫూర్తితో శ్రవణ్‌కుమార్ తోటి ఉద్యోగులతో కలిసి సదాశయ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. నాటి నుంచి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాతో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో సైతం సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. శరీరదాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రమంతటా పర్యటిస్తూ పలు సదస్సులు నిర్వహిస్తూ ప్రజలలో అవయవ దానంపై చైతన్యం తీసుకువస్తున్నారు. శ్రవణ్‌కుమార్‌ను ఎన్నో అవార్డులు, సన్మానాలు వరించాయి.

ప్రజల్లో చైతన్యం పెరగాలి: శ్రవణ్‌కుమార్, అధ్యక్షులు, సదాశయ ఫౌండేషన్



కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు వంటి అవయవాలు సరైన సమయానికి దొరకక అనేక మంది మృత్యువాత పడుతున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తే ఈ మరణాలను అరికట్టవచ్చు. ప్రభుత్వం కూడా ఈ దిశగా ప్రచారం చేయడం, అవయవదానానికి అంగీకారం తెలిపేవారిని ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

అవయవ కొరతతో ఏఒక్కరు మరణించవద్దనే లక్షంతో...

సీహెచ్ లింగమూర్తి(ప్రధాన కార్యదర్శి- సదాశయ ఫౌండేషన్)



అవయవం లభించక ఏ ఒక్కరు మరణించ కూడదనే లక్ష్యంతో సదాశయ ఫౌండేషన్ పనిచేస్తోంది. ఇప్పుడిప్పుడే ప్రజల్లో చైతన్యం వస్తోంది. మా సంస్థ ద్వారా 20 వేల మందికి నేత్రాలు, ఇతర అవయవాలను మరణానంతరం దానం చేయడానికి అంగీకారం తెలిపారు.

ప్రగతి బాటలో జగన్నాథ్‌పూర్



● గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎస్పీ అనంతశర్మ ● గిరిజనుల ఉపాధికి ప్రత్యేక ప్రణాళిక ● పాఠశాల భవన నిర్మాణంతో అభివృద్ధికి శ్రీకారం

రాయికల్: ఒకప్పుడు అన్నల ఇలాఖాగా ఉన్న ఆగ్రామంలో పోలీసుల బూట్ల చప్పుడు వింటే యువకులు, మహిళలు భయపడేవారు. అన్నల భయంతో గ్రామానికి వెళ్లడానికి అధికారులు, నాయకులు సాహసించేవారు కాదు. అలాంటి గ్రామం ఎస్పీ అనంతశర్మ చొరవతో అభివృద్ధి వైపు పయనిస్తోంది. రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆయన అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారు. తండాలో చదువులేక పశువుల కాపర్లుగా మారిన పిల్లల్లో పాఠశాలకు వెళ్లి చదువుకునేలా చైతన్యం తీసుకొచ్చారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న జగన్నాథ్‌పూర్ గ్రామంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

రాయికల్ మండలంలోని మారుమూల గ్రామమైన జగన్నాథ్‌పూర్‌లో సమగ్రకుటుంబ సర్వే ప్రకారం 289 కుటుంబాలు, 900 జనాభా ఉంది. గ్రామాన్ని అనుకొని ఉన్న నాయకపుగూడెం తండాలో 30కుటుంబాలు నివసిస్తున్నాయి. ఏటా దీపావళి నాడు అక్కడ దండారీ ఉత్సవాలు నిర్వహిస్తారు. అప్పుడు మాత్రమే అక్కడ పండగ వాతావరణం కనిపిస్తుంది. మిగతా రోజుల్లో అందరూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. అటవీ ఉత్పత్తులను సేకరించి జీవనం సాగిస్తారు.



హైదరాబాద్‌లో గిరిజనులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో మహిళా సదస్సు నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. గ్రామంలోని సమస్యలను ఎస్పీకి వివరించడంతో దత్తత తీసుకుంటానని అక్కడే ప్రకటించారు.

పాఠశాల భవన నిర్మాణంతో అభివృద్ధికి శ్రీకారం

జగన్నాథ్‌పూర్ గ్రామంలోని నాయకపుగూడానికి చెందిన 24మంది చిన్నారులు తండానుంచి 2కిలోమీటర్ల దూరంలోని పాఠశాలకు వెళ్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్పీ సుమారు రూ.2లక్షల వ్యయంతో భవన నిర్మాణానికి జూన్8న భూమిపూజ చేశారు. పాఠశాల ఆవరణలో దాతల సహకారంతో క్రీడా సామగ్రి, టీవీ, కంప్యూటర్, ప్రొజెక్టర్ వంటివి సమకూర్చారు. గిరిజనులను రాష్ట్రరాజధాని హైదరాబాద్ సందర్శనకు తీసుకెళ్లారు. అక్కడ చారిత్రాత్మక ప్రదేశాలను చూపించారు. గిరిజన మహిళలకు ఉపాధి కల్పించేందుకు జూట్(జనపనార)బ్యాగుల తయారీపై శిక్షణ ఇస్తున్నారు. మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి తండాల్లోనే తయారీ, మార్కెటింగ్ సౌకర్యానికి ప్రణాళికలు రూపొందించారు. గ్రామం నుంచి నాయకపుగూడానికి రోడ్డు సరిగా లేకపోవడం తో గూడానికి 108 వాహనం వచ్చే పరిస్థితి లేదు. స్పందించిన ఎస్పీ దాతల సహకారంతో రెండు కిలోమీటర్లు తాత్కాలిక మరమ్మతు చేయించారు. త్వరలోనే సీసీరోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్‌చౌదరి, ఎస్సై శివకృష్ణ అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్నారు.



పాఠశాల భవనానికి భూమిపూజ చేస్తున్న ఎస్పీ

సమస్యలు విని స్పందించారు

సీడెంభీం సర్పంచ్, జగన్నాథ్‌పూర్



మా గ్రామంలోని సమస్యలు విని ఎస్పీగారు స్పందించారు. గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. పాఠశాల నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఎస్పీ సహకారంతో మహిళలు కుట్లు, అల్లికల్లో శిక్షణ పొందుతున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

రిటైర్ అయ్యాక కూడా గ్రామానికి సేవలు

అనంతశర్మ, ఎస్పీ, జగిత్యాల జిల్లా



విధి నిర్వహణతో పాటు సమాజ సేవ చేయాలనే తపనతో జగన్నాథ్‌పూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్నాను. గ్రామంలో ఇప్పటికి పలుమార్లు పర్యటించి అభివృద్ధి పనులు చేపట్టాం. దాతల సాయంతో గ్రామంలో గిరిజనులకు మరింత సాయం అందేలా చూస్తా. పదవీవిరమణ అనంతరం కూడా గ్రామానికి సేవలందిస్తా. సమాజసేవ చేయడం ద్వారా ఆత్మ సంతృప్తి లభిస్తుంది.

బతుకునిస్తున్న 'బతుకమ్మ'

● గర్శకుర్తిలో 12 వేల చీరల ఉత్పత్తి ● నేతన్నల్లో వెల్లివిరుస్తున్న ఆనందం



గర్శకుర్తిలో పవర్ లూమ్స్‌పై ఉత్పత్తి చేస్తున్న బతుకమ్మ చీరలు

గంగాధర: గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని నేతన్నలకు ప్రభుత్వం తయారు చేయిస్తున్న బతుకమ్మ చీరలు బతుకుదెరువును కల్పిస్తున్నాయి. గర్శకుర్తి గ్రామంలో చేనేత, పవర్ లూమ్స్ ఉన్నాయి. వస్త్ర పరిశ్రమపై 80 శాతం కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలనే దృష్టితో 85 లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేనేత, పవర్స్ లూమ్స్ యజమానులకు అర్డర్స్‌ను ఇచ్చింది. ఈ మేరకు చేనేత, పవర్ లూమ్స్ వస్త్ర పరిశ్రమపై ఆధార పడి జీవించే కుటుంబాలు అధికంగా ఉన్నగర్శకుర్తి గ్రామంలో చీరల తయారీకి అర్డర్స్ అందాయి. గర్శకుర్తి గ్రామంలో వంద పవర్ లూమ్స్‌పై 12 వేల చీరలను ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వ పరంగా అర్డర్ ఇవ్వగా, నేత కార్మిక కుటుంబాలు చేతి నిండ పని దొరికింది. ప్రభుత్వ పాలిష్టర్ చీరలకు మాత్రమే అర్డర్ ఇవ్వడంతో కాటన్ గోచి చీరలు ఎక్కువ ఉత్పత్తి చేసే గర్శకుర్తి గ్రామంలో పాలిష్టర్ చీరలు తయారు చేసే యజమానులు, ఆసాములకే బతుకమ్మ చీరల ఆర్డర్ దక్కింది. దీంతో 50 నుంచి 60 మంది ఆసాములు బతుకమ్మ చీరల (ఉత్పత్తి) తయారీలో నిమగ్నం అయ్యారు. సుమారు వంద పవర్స్ లూమ్స్‌పై 12 వేల చీరలను దసరా నాటికి తయారు చేసే లక్ష్యంతో నేతన్నలు పనిపై దృష్టి సారించారు. మండలంలోని ఉప్పరమల్యాల, రంగారావుపల్లి, గట్టుభూత్కూర్, కాసారం, గంగాధర గ్రామాల్లోనూ పవర్ లూమ్స్ ఉన్నా కాటన్ గోచి చీరలు ఉత్పత్తి చేయడానికే అక్కడి నేతన్న మొగ్గు చూపడంతో ఆయా గ్రామాల నేతన్నలకు బతుకమ్మ చీరల తయారీకి అర్డర్ దక్కకుండా పోయింది.





చేతి నిండా పని దొరికింది: గడ్డం నారాయణ, నేత కార్మికుడు, గర్శకుర్తి



ప్రభుత్వం బతుకమ్మ చీరల తయారీకి ఇచ్చిన ఆర్డర్‌తో చేతి నిండా పని దొరికింది. కాటన్ గోచి చీరల బీముల కోసం వెతికే పని లేకుండా పోయింది. ప్రభుత్వం కరెంట్ కోతలు లేకుండా చేయగా, ప్రస్తుతం బతుకమ్మ చీరల ఆర్డర్‌తో చేసుకున్న వారికి చేసుకున్నంత పని ఉంది.

బతుకుదెరువుపై భరోసా కలిగింది..: మిట్టపల్లి లచ్చయ్య, ఆసామి, గర్శకుర్తి



ప్రభుత్వం తయారు చేయిస్తున్న చీరలతో బతుకుదెరువుపై నా బోటి కార్మికులకు భరోసా ఏర్పడింది. ఒకప్పుడు కరెంట్ ఉంటే బీములు లేక, బీములు ఉంటే కరెంట్ లేక సతమతం అయ్యాం. ఇప్పుడా పరిస్థితి లేకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవడంతోపాటు మాకు బతుకుదెరువు కల్పించడానికి బతుకమ్మ చీరలు తయారు చేయించడం ఆనందంగా ఉంది. గ్రామంలో 12 వేల బతుకమ్మ చీరలకు అర్డర్ ఇవ్వగా, 50 నుంచి 60 మంది ఆసాములం పవర్ లూమ్స్‌పై బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేస్తున్నం. ప్రభుత్వం ఏడాదిలో కనీసం 10 నెలల పాటు ఇలా పని కల్పిస్తే బాగుంటుంది.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి



కాంక్రీట్

నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం




పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.



ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

Asian GPR Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

Asian Cinemas అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

Asian Radhika కాప్రా 10.40,1.25,4.30,10.30

Asian Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

Asian Cine Square Uppal - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR Cinemas Inorbit Mall 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR Cinemas RK Complex ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR Cinemas Central Mall 10.10,1.20,4.20,7.50,11.00

PVR Cinemas Froum Mall 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas Ameerpet 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas Shameerpet ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis Kukatpally 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - Malkajgiri 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis Attapur 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI Secunderabad ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

Miraj Cinemas 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

HVK Multiplex L.B.Nagar 10.45,1.45,4.45,10.30

Asian Cinemas - హన్మకొండ 10.30,4.25,10.15

Geetha Asian - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20
INOX - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
MULTIPLEX HVK L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

